తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 15, నవంబర్ 2022 | 16 పేజీలు



వివరాలు లోపలి పేజీల్లో..

# ఘనంగా బాలల దినోత్సవం

మునుగోడు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి ఆధ్వర్యంలో గొల్ల కురుముల పోరుబాట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇదే తరుణంలో మునుగోడు ఉప ఎన్నికల్లో విజయం సాధించిన కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం అనంతరం నియోజకవర్గానికి మొదటిసారిగా బైక్ ర్యాలీతో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రజలకు అభివాదం చేసి చండూరు మండలానికి వెళ్లారు. ఒకే రోజు టిఆర్ఎస్, బిజెపి నాయకులు కార్యక్రమాలను నిర్వహించడంతో మండల కేంద్రం జనంతో కిక్కిరిసిపోయింది. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకునే పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు భారీగా మోహరించి భద్రత బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా చేశారు.



2 లో..

- బీజేపీ ఆధ్వర్యంలో గొల్ల, కురుముల పోరుబాట నిరసన
- నిరసనను భగ్నం చేసిన పోలీసులు
- నాలుగు లక్షల మందితో ప్రగతి భవన్ ముట్టడిస్తాం
- హామీలు అమలయ్యే వరకు పోరు ఆపేది లేదు
- బీజేపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

## మునుగోడులో..
# ఉద్రిక్తత

### రాజగోపాల్‌రెడ్డి అరెస్ట్

మునుగోడు, నవంబర్ 14 ప్రభాతవార్త

గొల్ల కురుమలకు వారి ఖాతాలో జమ చేసిన గొర్రెల పథకం పైకంను తకణమే విడుదల చేయాలని, మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టకపోతే నాలుగు లక్షల మందితో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మునుగోడు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి ఆధ్వర్యంలో గొల్ల కురుముల పోరుబాట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇదే తరుణంలో మునుగోడు ఉప ఎన్నికల్లో విజయం సాధించిన కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం అనంతరం నియోజకవర్గానికి మొదటి సారిగా బైక్ ర్యాలీతో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రజలకు అభివాదం చేసి చండూరు మండలానికి వెళ్లారు.

# ఆధార్ నవీకరణ చేసుకోవాలి



### జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

సూర్యాపేట, ప్రభాతవార్త:

జిల్లాలోని పౌరులందరూ తప్పనిసరిగా ఆధార్ నవీకరణచేసుకోవాలని జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ చేతుల మీదుగా గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు పౌర సేవలను పొందాలనుకునేవారు ఆధార్ నవీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. 2లో...

# అత్యాచారానికి గురై మైనర్ బాలిక మృతి

తిరుమలగిరి నవంబర్ 14 ప్రభాతవార్త

కామాంధుని కామంతో మైనర్ బాలిక అత్యాచార యత్నానికి గురై మృత్యువుతో పోరాడి మృతి చెందిన సంఘటన తిరుమలగిరి మున్సిపాల్టీకేంద్రంలో సోమవారం జరిగింది. సంఘటనకు సంబంధించిన వివరాలు ..తిరుమలగిరి మున్సిపాల్టీ 3వ వార్డులో బాలిక



నిందితుడు రాజు

తల్లి స్థానిక పాఠశాలలో తాత్కాలిక చిరు ఉద్యోగిగా పని చేస్తూ భర్త చనిపోయిన తనకున్న ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తుంది. 9వ తరగతి చదువుతున్న మైనర్ బాలికను దసరా పండుగ రోజున ఇంటి చాకలి అయిన నిందితుడు అమరగంటి రాజు అమ్మకు భోజనం 2లో...

2 లో..



గుండాల, ప్రభాతవార్త : సాగర్ నీటి వనరులను కల్పించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే మహోన్నత లక్ష్యంతో శ్రీకారం చుట్టిన దేవాదుల ప్రాజెక్టు కాల్వ ముందుకు మూడు అడుగులు సాగని దుస్థితి నెలకొంది. దశాబ్దకాలం గడుస్తున్నా అధికారుల అలసత్వంతో దేవాదుల కాల్వ తొవ్వకంతో భూములు కోల్పోయే రైతు లకు పరిహారం అందించడానికి మీనా మేశాలు లెక్కిస్తున్నారు. ఫలితంగా అర్ధాంతరంగా కాల్వ నిర్మాణాలు ఆగిపో వడంతో బొందలు గా మారి గడ్డి మొలుస్తుంది.

## చేతికందని..
# పరిహారం

- చేతులు దులుపుకుంటున్న అధికారులు
- ముందుకు సాగని దేవాదుల



59,400 ఎకరాల సాగు విస్తీర్ణాన్ని సాగులోని తేవాలని కొండంత ఆశయంతో నవాబుపేట రిజర్వాయర్‌కు శ్రీకారం చుట్టింది. సాక్షాత్తు అప్పటి ఇరిగేషన్ మంత్రి

## మునుగోడులో ఉద్రిక్తత

**(మొదటి పేజీ తరువాయి..)**

ఒకే రోజు టీఆర్ఎస్, బిజెపి నాయకులు కార్యక్రమాలను నిర్వహించడంతో మండల కేంద్రం జనంతో కిక్కిరిసిపోయింది. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకునే పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు భారీగా మోహరించి భద్రత బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా చేశారు. టీఆర్ఎస్ ర్యాలీ అనంతరం రాజగోపాల్‌రెడ్డి తన తలపెట్టిన గొల్ల కురుమల నిరసన పోరుబాట కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రోడ్డుపై బైటాయించి ఆయన మాట్లాడుతూ గొర్రెల పథకం పేరుతో ఎన్నికల ముందు గొల్ల కురుమల ఖాతాలో డబ్బులు జమ చేసి ఎన్నికలు పూర్తి అవగానే డబ్బులు వెనక్కి తీసుకుని గొల్ల కురుమల సోదరులను కెసిఆర్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. గొల్ల కురుమల సోదరుల అకౌంట్లకు సంబంధించి ఫ్రీజ్ ఎత్తివేసేంత వరకు ధర్నా విరమించేది లేదని మొండికేసి రెండు గంటల పాటు అక్కడే బైటాయించారు. ఏనాడైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోరుబాట పట్టానో అప్పటి నుండి కెసిఆర్‌కు భయం పట్టుకుందన్నారు. గొల్ల కురుమలను మోసం చేసినందుకు మొదటగా ఇక్కడి నుండే పోరుబాట మొదలు పెట్టానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే నియోజకవర్గ ప్రజలతో కలిసి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జాల వెంకటేశ్వర్లు యాదవ్, బూడిద లింగయ్యయాదవ్, జక్కల శ్రీను యాదవ్, సాగర్ల లింగస్వామి యాదవ్, బిజెపి ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గొల్ల కురుమలు పాల్గొన్నారు.

## చేతికందని పరిహారం

**(మొదటి పేజీ తరువాయి..)**

టి.హరీష్‌రావు నవంబర్ 3, 2017న రిజర్వాయర్ నుండి సాగు నీటిని విడుదల చేశారు. ఐదేళ్లు గడిచిపోతున్నా నేటికీ గుండాల మండలంలోని ప్రధాన కాల్వలన్ని అసంపూర్తిగానే నిలిచిపోయాయి. కాల్వ నిర్మాణంలో గుండాల మండలంలో 573.07 ఎకరాల భూములు కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇందులో ఇప్పటివరకు జీఓ 120 కింద 324.36 ఎకరాలకు జీఓ 123 కింద 91.02 ఎకరాలకు మాత్రమే పరిహారం చెల్లించి అధికారులు చేతులు దులుపుకున్నారు. మిగిలిన 92.34 ఎకరాలకు పరిహారం చెల్లించడానికి సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చూపుతుండడంతో భూములు కోల్పోతున్న అన్నదాతలు కాల్వల నిర్మాణాలు ముందుకు సాగకుండా అడ్డుకుంటుండడంతో వంగాల, పెద్దపడిశాల గ్రామాల్లో కాల్వ నిర్మాణాలు అసంపూర్తిగానే ఆగిపోయాయి. కొండంత ఆశయంతో కోట్లాది రూపాయలు వెచ్చించి శ్రీకారం చుట్టిన దేవాదుల కాల్వ దశాబ్ద కాలం గడిచిపోతున్నా నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించడంలో జాప్యం జరుగుతున్న తీరు పట్ల వ్యవసాయ రైతాంగం నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని భూములు కోల్పోయే రైతులకు సకాలంలో పరిహారం చెల్లించి అసంపూర్తిగా ఆగిపోయిన కాల్వల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కుమ్మరికుంట్ల రాజారత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అత్యాచారానికి గురై మైనర్ బాలిక మృతి

**(మొదటి పేజీ తరువాయి..)**

పెట్టడానికి పిలవడానికి బాలికను పంపించింది. ఆ సమయంలో నిందితుని ఇంటిలో ఎవరు లేకపోవడంతో అదే అదనుగా భావించిన ఆమనగంటి రాజు మైనర్ బాలికను ఇంటిలోపలకు తీసుకెళ్లి అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. పిలవడానికి వెళ్లిన మైనర్ బాలిక ఎంతసేపటికి రాకపోవడంతో బాలిక తల్లి వెళ్లి పిలవగా పిలుపు ఉన్న నిందితుడు బాలికను వదిలిపెట్టాడు. బాలిక ఏడుస్తూ పెడబొబ్బలతో బయటకు పరుగెత్తుకొని వచ్చి తల్లిని హత్తుకుంది. లోపల ఏం జరిగిందో చెప్పలేని స్థితిలో షాక్‌కు గురైంది. ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని నిందితుని తల్లిదండ్రులు బాలిక తల్లి కాళ్లు వేళ్లా పడ్డారు. బాలి క మొదటి వారం రోజులు ఎవరితో సరిగ్గా మాట్లాడకపోవడం జరిగింది. తర్వాత వారం రోజుల్లో ఎడమ చేయి, కాలు వంకర తిరగడంతో ఆస్పత్రిలో చేర్చారు. ఆ రోజు నుండి చికిత్స పొందుతూ గత వారం రోజుల కిందట అపస్మారక స్థితిలోకి వెళ్లి సోమవారం ఉదయం మరణించింది. నిందితుడు అమరగంటి రాజు తిరుమలగిరి మున్సిపాలిటీలోని మహేంద్ర ట్రాక్టర్ షోరూంలో ఆఫీస్ బాయ్‌గా పని చేస్తున్నాడు. బాలిక మరణంతో మున్సిపాలిటీకేంద్రం లో విషాదఛాయలు అలుముకున్నాయి. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడు రాజునుఅదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

# ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు





**చిట్యాల, నవంబర్ 14 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమి క పాఠశాల చిట్యాలలో ఘనంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే వివిధ జాతీయ నాయకుల వేషధారణ, భారతమాత, చాచా నెహ్రూ, మహాత్మా గాంధీ, అంబేద్కర్, మదర్ థెరిస్సా, రాణి రుద్రమదేవి, సైనికులు, రైతులు, డాక్టర్, న్యాయవాదిగా, ఉపాధ్యాయుల వేషధారణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాధిక, ప్రాథమిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బాదం భిక్షపతి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, వనజ, రూప, మాధవి, భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత తదితరులు పాల్గొన్నారు.

**ఐద్వా ఆధ్వర్యంలో..**

సమసమాజ స్థాపనకు పునాదులు నేటి బాలబాలికలని, వారికి చదువుతో పాటు విలువలు కూడా నేర్పాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఐద్వా ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు మనం ఇవ్వాల్సింది ఆస్తులు, అంతస్తులే కాదని, మెరుగైన విద్య, వైద్యం కూడా అందించాలన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులచే జాతీయ నాయకులు అయిన నెహ్రూ, గాంధీ, భగత్‌సింగ్, బిఆర్ అంబేద్కర్, వంటి వేషధారణలు వేయించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు కందుల అనిత, జ్యోతి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు, క్రీడలతో పాటు వంటలు నేర్చుకోవాలి

**చిట్యాల రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త**

విద్యార్థులు చదువు, క్రీడలతో పాటు వంటలు కూడా నేర్చుకుంటు జీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రిన్సిపాల్ బొడిగె విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో సోమవారం జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నిర్వహించే బాలల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలల వేసి అంజలి ఘటించారు. అనంతరం న్యూట్రిషన్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రకాల వంటకాలు పాఠశాలలోనే స్వంతంగా తయారు చేసి ప్రదర్శించారు. ఆహార పదార్థాలు తయారు చేసిన విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రదర్శనలో పెట్టిన ఆహార పదార్థాలను రుచి చూసి చిన్నతనంలోనే రుచికరమైన వంటలను తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. రుచికరమైన వంటకాలను తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్దారపు లావణ్య, రెడ్డిమళ్ల ప్రశాంతి, మునుకుంట్ల వేణు, రొండి మాధవి, మర్రి రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ నవీకరణ చేసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

2016 కంటే ముందు ఈ గుర్తింపు కార్డు పొందిన వారంతా యు.ఐ.డి.ఏ.ఐ. ఆదేశాల ప్రకారం సంబంధిత పత్రాలతో ఆధార్ నమోదు కేంద్రాలను సంప్రదించాలన్నారు. ఈ నవీకరణ ప్రక్రియ కు సంబంధించిన తగిన చర్యలు తీసుకోవాలని మీసేవ ఈ- డిస్ట్రిక్ మేనేజర్ గఫర్ అహ్మద్ ని కలెక్టర్ ఆదేశించారు. వివిధ ఉద్యోగాల దరఖాస్తులు, బ్యాంకు ఖాతాలు, ధ్రువపత్రాలు పొందేందుకు, స్థలాల రిజిస్ట్రేషన్ ,సిమ్ కార్డు తీసుకునేందుకు , రేషన్ కార్డు పొందడం వంటి పలు సేవలు సులభంగా పొందాలంటే ఈ ప్రక్రియ వేగంగా పూర్తి చేసుకోవాలని ప్రజలకు కలెక్టర్ సూచించారు.

## ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి

**భువనగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త :**

ప్రజల నుండి అందిన దరఖాస్తులు, ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ దీపక్‌తివారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 32 ఫిర్యాదులను స్వీకరించారు. అందులో రెవెన్యు శాఖ 26, పోలీసు శాఖ 2, గ్రామీణాభివృద్ధి శాఖ 2, విద్యాశాఖ, పంచాయతీరాజ్ శాఖ ఒక్కొక్కటి చొప్పున మొత్తం 32 ఫిర్యాదులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ విజయకుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వరాచారి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణితో సమస్యలు పరిష్కారం

**నల్లగొండ టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త**

ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధికారులు వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ధరణి, వృద్ధాప్య ఫించన్లు, స్వయం ఉపాధి, భూములకు సంబంధించిన సమస్యలపై దరఖాస్తులు రాగా అదనపు కలెక్టర్ ప్రజల నుండి స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులకు సిఫారసు చేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.

## ఐకెపి సెంటర్లకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఆన్‌లైన్ చేయాలి

**చిట్యాల, నవంబర్ 14 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత అధికారులు ఆన్‌లైన్ చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చికిలంమెట్ల అశోక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దాదాపు 20 రోజుల నుండి ఐకెపి సెంటర్లకు రైతులు ధాన్యాన్ని తీసుకువస్తే నేటికీ ఆన్‌లైన్ చేయకపోవడం వల్ల ధాన్యం కాంటాలు కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు పలకల అందజేత

**చిట్యాల రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త**

దేశ తొలి ప్రధాని నెహ్రూ జయంతిని పురస్కరించుకుని జరుపుకునే బాలల దినోత్సవం సందర్భంగా మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ పలుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూకు చిన్నారులు అంటే ఎంత ఇష్టమో ఆయన చిన్నారుల పట్ల ఎలా మెలిగేవారో చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అక్కెనపల్లి ఇందిర, సిబ్బంది నందపాటి సుగుణమ్మ, పల్లపు స్వామి, అంజనపల్లి శివసాయి, నూనె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ పలుకులు పుస్తకావిష్కరణ

**చిట్యాల రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నేరడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితశాస్త్ర బోధకునిగా పనిచేస్తున్న దాసరి శ్రీరాములు రచించిన హరివిల్లు కవితా ప్రక్రియలో రచించిన పద్మశ్రీ పలుకులు మినీ కవితా సంపుటిని బాలల దినోత్సవం సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులతో సోమవారం ఆవిష్కరించారు. సభాధ్యక్షులు జిడిపల్లి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పెరుమాళ్ల ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలల దినోత్సవం సందర్భంగా ఆవిష్కరించడం సంతోషదాయకమన్నారు. విశిష్ట అతిథిగా పూర్వ ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఏశమళ్ల నాగయ్య, గేయ రచయిత పగిడిపాటి నర్సింహ, పాఠశాల ఉపాధ్యాయులు శీనయ్య, రవీణ, భిక్షంరెడ్డి, అఫ్రోజ్‌బేగం, ధర్మేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

నేరేడుచర్లరూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలంలోని మేడారం, పెంచికల్‌దిన్న, బూర్గులతండా, ముత్యాలమ్మకుంట గ్రామాలలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పలువురికి రూ.2 లక్షల 18 వేల చెక్కులను ఇంటి దగ్గరకు వెళ్లి లబ్దిదారులకు ఎంపిపిలక్కుమళ్ల జ్యోతిభిక్షం, జడ్‌పిటిసి రాపోలు నర్స య్య, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు అరబండి సురేష్‌బాబులు అందజేశారు. ఈ కార ్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీకాంత్, శ్రీనివాస్, ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య, నందిపాటి హిందుజ, నందిపాటి గురవయ ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

నేరేడుచర్లరూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత మాజీ ప్రధానమ ంత్రి, భారతరత్నపండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మ దినం సందర్భంగా బాలల దినోత్సవాని ్న నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రాపోలు నర ్సయ ్య, ఎస్ఎంసి చైర్మన్ కిరణ్మయి, నాగరాజు, విజయ్‌కుమార్ విదా ్యర్థులకు సాం స్కృతి పోటీలలో బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు బట్టు మధు, కట్ట మాధవి, శ్రీనివాసరావు, అశోక్‌కుమార్, యాదగిరి, కోటిరెడ్డి తదితరులు పాల్గొనా ్నరు.

# అయ్యప్పలకు అల్పాహారం

తిరుమలగిరి నవంబర్ 14 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీకేంద్రంలోని అయ్యప్ప మాలలు వేసుకున్న స్వాములకు ఆర్‌సి కాలియ 150 మంది స్వాములకు అల్పాహారం అందించారు. అయ ్యప్ప సా ్వములు మాలలు వేసి 41రోజులు నిష్ట నియమాలతో పూజలుచేస్తున్న వారికి అలా ్పహారం అందించడం ఎంతో సంతృప్తినిస్తుందని ఆయన తెలిపారు. మాలలు వేసిన స్వాములకు ప్రతి సంవత్స రం అల్పాహారాన్ని అందిస్తానని, దానిలో భాగంగా ఆదివారం రాత్రి 150 మంది స్వాములకు అల్పాహారాన్ని స్వాములకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కంచర్ల శేఖర్, నవీన్,సురుగూరు శ్రీనివాస్, కొత్తగట్టు యాదగిరి, కామిశెట్టి శ్యాం, మురళి, రవి తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్‌లో సహకార వారోత్సవాలు

తిరుమలగిరి నవంబర్ 14 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలకేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో 69వ అఖిల భారత సహకార వారోత్స వాలను సో మవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ సహకార సంఘం వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఈవో భీంరెడ్డి విజయ కృష్ణారెడ్డి, సిబ్బంది తర్వన్, మల్లేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మండలంలో రూ.10 కోట్లతో ఉపాధి హామీ పనులు

నేరేడుచర్లరూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త




మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో నేరేడుచర్ల మండలంలో రూ.10.10 కోట్ల పనులను నిర్వహిం చినట్లు ఏపిడి పెంటయ్య తెలిపారు. నేరేడుచర్ల మండలకేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర ్వహించిన సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార ్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో వర ్క్‌ఫైల్ నిర్వహించని టెక్నికల్ అసిస్టెంట్ల వేతనాన్ని నిలిపి వేస్తున ్నట్లు ఆయన తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో పని జరగక ముందు, పని జరుగుతున్నపుడు పని జరిగిన తర్వాత మూడు ఫొటోలు తప్పనిసరిగా జత చేయాలనా ్నరు. ఈ పని చేయని ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.1,000లు జరిమానా విధిస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక ్కరు రికార్డు నిర్వహించాలని లేని ఎడల చర్యలు తీసుకుంటామన్నారు. రెండు చోట్ల కూలీలు పని చేస్తున్నట్లయితే జాబ్‌కార్డులు తొలగిస్తామన్నారు. జిల్లావా ్యప్తంగా 2022-23 సంవత్స రానికి గాను 110.72 కోట్ల రూపాయల ఉపాధి హామీ పనులు చేసినట్లు పేర్కొన్నారు. రోళ్లవారిగూడెంలో పని చేయని వారికి వేతనం చెల్లించినట్లు సామాజిక తనిఖీలో వెల్లడైందన్నారు. ఈ కార ్యక్రమంలో ఎంపిపి లక్కుమళ్ల జ్యోతిభిక్షం, జడ్‌పిటిసి రాపోలు నర్స య్య, ఎస్ఆర్‌సి రమేష్, అంబుడ్స్ మన్ లచ్చీరాంనాయక్, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ ఉషారాణి, ఎండివో శంకరయ ్య, ఏపివో శేఖర్

# మునుగోడులో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

తిరుమలగిరి నవంబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని సిపిఐఎంఎల్‌ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. సోమవారం మున్సిపాల్టీ కేంద్రంలో పొట్ల రామనర్సింహ స్థూపం వద్ద నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలలో బిజెపి పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని, అదేక్రమంలో గెలిచిన టిఆర్ఎస్ పార్టీకి కూడా ప్రజలు మద్దతు అంతంత మాత్రమే ఉందని, అక్కడ ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, విద్య, వైద ్యం సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో రోడ్లు అధ్వాన్నస్థితిలో చేరుకున్న వాటిని మరమ్మతు చేయడంతో ప్రభుత ్వం విఫలమైందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ సామాన్య ప్రజలు జీవించలేని స్థితిలో ధరలు భారాన్ని మోపుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్, నాయకులు దొంతమళ్ల రామన ్న, కరుణాకర్, మహేష్, యాదగిరి, రోశయ్య పాల్గొన్నారు.



# రైతులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

## : ఎంసీ కోటిరెడ్డి

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 14:

రైతులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సోఎమవారం అనుముల మండలం వీర్లగడ్డతండా, చింతగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడోద్దన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహాకులు రైతులకు అన్ని మౌలిక వసతులను కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ సుమతిపురుషోత్తం, మలిగిరెడ్డి లింగారెడ్డి, రావులచినబిక్షం, అవుల ఎల్లమ్మ, సంధ్యరామునాయక్, కూరాకుల లింగమ్మ, వ్యవసాయాధికారి సంతోషి, ఎంపీడీవో లక్ష్మి, మనాది శేఖర్, కటికం శ్రీనివాస్‌రెడ్డి, షేక్ మున్నా, మనాది పురుషోత్తం, పసుల ప్రసాద్, అబ్దుల్ హాలీం, అంజాద్‌ఖాన్, మక్బూల్, కూరాకుల రామయ్య, రాజుయాదవ్, ఏపీఎం కళావతి, అధికారులు అభిలాష్, విజయ్‌కుమార్, జాన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

నేరేడుచర్లటౌన్ నవంబర్ 14 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు సన్న, చిన్న, మధ్య తరగతి రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పారేపల్లి శేఖర్‌రావు కోరారు. సోమవారం నేరేడుచర్లలో జరిగిన రైతు సంఘం మండల కమిటి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం పంటను ఐకెపి కేంద్రాలుఏర్పాటు చేసి క్వింటాల్‌కు రూ.2,250ల మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కోరారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు సబ్సిడి ధరలకు అందించి నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల చూపుతున్న వివక్షను విడనాడాలన్నారు. ఈనెల 22న సూర్యాపేటలో జరుగు విస్తృతస్థాయి సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల ప్రదాన కార్యదర్శి పాతూరి శ్రీనివాసరావు, బొప్పన రాణమ్మ, కుంకు తిరుపతయ్య, ఎస్.శ్రీను, కట్ట మధు, చలసాని అప్పారావు, సిహెచ్.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో సామూహిక వ్రతాలు, కోటి దీపోత్సవం

నేరేడుచర్లటౌన్ నవంబర్ 14 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం లింగాకారం ఆకారంలో నిర్వహించిన కోటి దీపోత్స వంతో ఆలయ పరిసరప్రాంతం మొత్తం వెలుగులతో నిండిపోయింది. ఆలయప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు కావలసిన ఏర్పాట్లను రాచకొండ రామకోటేశ్వరరావు పర ్యవేక్షించారు.

## ప్రాచీన శివాలయంలో
## ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రత్యేక పూజలు

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 14 ప్రభాతవార్త



మునుగోడు ఎమ్మెల్యేగా విజయం సాధించి తొలి సారిగా సోమవారం నారాయణపురం వచ్చిన కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి టిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రాచీన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం షాలువాలు, పూలమాలలు వేసి సత్కరించారు. అనంతరం మోటార్ సైకిల్ ర్యాలీ ద్వారా చండూరుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, మాజీ జెడ్పీటిసి బోళ్ల శివశంకర్, సర్పంచు శ్రీహరి, ఎంపిటిసి గాలయ్య తదితరులున్నారు.

## ఘనంగా సహకార వారోత్సవాలు

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 14 ప్రభాతవార్త



63వ సహకార వారోత్సవాలను స్థాణిక ప్రాథమిక వ్యవసాయ సహకర సంఘంలో సోమవారం చైర్మన్ జక్కిడి జంగారెడ్డి జెండా ఊపి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార వారోత్సవాలను ఈ నెల 19వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉండటంతో పాటు సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ముత్యాల అంజయ్య, బొడ్డుపల్లి బాలయ్య, ఉప్పల కృష్ణ, సిబ్బంది బొడ్డుపల్లి శేఖర్, సిలువేరు శంకర్, వెంకటేశం, యాదయ్య తదితరులున్నారు.

## ఘనంగా జవహార్‌లాల్
## నెహ్రూ జయంతి వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 14 ప్రభాతవార్త



భారత మాజీ ప్రధాని నెహ్రూ జయంతి వేడుకలను నారాయణపురంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సర్వేల్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జయంతి వేడుకలక తెలంగాణ యునివర్సిటీ వైస్ చాన్సులర్ దాచెపల్లి రవీందర్‌గుప్తా, డా॥గోపతి రవికుమార్‌లు హాజరై మాట్లాడుతూ నెహ్రూ గొప్పదార్శనికుడని, పండితుడిగా, రచయితగా అనేక రకాల సేవలు అందించాలన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దిన మహోన్నత వ్యక్తి నెహ్రూ అన్నారు. ఢిల్లీ ఐఐటి ప్రొఫెసర్ డా॥వీరాచారి పిల్లలకు రూ.15 వేల విలువ చేసే పుస్తకాలను గ్రంథాలయానికి అందజశ్రారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరూరి రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వేములపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:

రైతుల అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని లక్ష్మిదేవిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ చెరుకుపల్లి కృష్ణవేణిసుమన్ అన్నారు. వేములపల్లి మండలం లక్ష్మిదేవిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చలిచీమలపాలెం గ్రామంలోని ఎల్ 21 మరమ్మత్తు పనులను సోమవారం స్థానిక ఎంపిటిసి మేక లలితరవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ నీటిపారుదల, ఆయకట్టు రైతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న మరమ్మత్తు పనులతో చివరి ఆయకట్టు వరకు నీరందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ చైర్మన్ మిర్యాల భిక్షమయ్య, ఉపసర్పంచ్ లక్ష్మివెంకటనారాయణ, రైతుబంధు సమితి అధ్యక్షులు పేరాల కృపాకర్‌రావు, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పేరాల రమేష్‌రావు, గ్రామవార్డు మెంబర్లు గంట వెంకన్న, పేరాల మదుసూదన్, రావుగంట సైదులు, బరిగల సత్యనారాయణ, సబ్బు లింగారెడ్డి, మాడపల్లి శేఖర్‌రెడ్డి, చిన్నబోయిన ముత్తయ్య, శ్రీరాములు, చిన్నబోయిన దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



## సహకార సంఘం అభివృద్ధికి కృషి

వేములపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:



రైతులకు సేవలు అందిస్తూ సహకార సంఘాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని వేములపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జెర్రి పోతుల రాములుగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో అఖిల భారత 69వ సహకార వారోత్సవాలను పురస్కరించుకుని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ బ్యాంకుల కంటే అతి తక్కువ సమయంలో రైతులకు అవసరమైన అన్ని రకాల రుణాలను అతి తక్కువ వడ్డీరేటుకు అందించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను రాయితీపై అందించడం జరుగుతుందన్నారు. సహకార సంఘం పాలకవర్గం సభ్యులు, ఖాతాదారులు సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ వల్లపుదాసు పద్మ వెంకటయ్య, ఇన్‌చార్జ్ సిఈఓ శేఖర్, డైరెక్టర్లు లక్కు ప్రకాష్ ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది యాదగిరి యోహాను, రైతులు రొండి శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మాడ్గులపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:



మాడ్గులపల్లి మండలం అగామోత్కూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అగా అబ్జల్ కుమార్తె వివాహం సోమవారం అగామోత్కూర్ గ్రామంలోని మహబూల్ పంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. వివాహ వేడుకల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొని నూతన వధువరూలను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి మోసిన్ అలీ, షేక్ మౌలాలి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు మిర్యాల మదుసూదన్, గడగోజు ఏడుకొండల్, సహకార సంఘం చైర్మన్ జెర్రి పోతుల రాములుగౌడ్, స్థానిక ఎంపిటిసి అగా షఫి, సర్పంచ్‌లు గడ్డమీది సైదులుయాదవ్, కర్ర వనమ్మఇంద్రారెడ్డి, మేకల లింగమ్మనాగయ్య, నాయకులు ఇరుగు వెంకటయ్య, సత్యనారాయణరెడ్డి, ఎంపిడిఓ దండ జితేందర్‌రెడ్డి, ఎంపిఓ రవికుమార్, ఎపిఓ నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి, కాంప్లెక్స్ హెచ్‌ఎం లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రసమయిపై దాడిని ఖండించాలి

త్రిపురారం, నవంబర్ 14 ప్రభాతవార్త

ప్రణాళికబద్ధంగా తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ రసమయి బాలకిషన్‌పై జరిగిన దాడిని కళాకారులు, ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని సారధి కళాకారులు షేక్ బాబా, నగిళ్ల కొండల్, రేవూరి వీరప్రతాప్, ఇరిగి శ్రీను, బచ్చలకూరి శ్రీనులు అన్నారు. ఈ సందర్భంగా వారు స్థానికంగా విలేకర్లతో వారు మాట్లాడుతూ రసమయి ఎదుగుదలను ఓర్వలేని కొందరు చేస్తున్న అటవిక చర్యలను ఖండించాలన్నారు.

## నేటి బాలలే రేపటి బావి భారత పౌరులు

వేములపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:



నేటి బాలలే రేపటి బావి భారత పౌరులని రావులపెంట జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు మంగళ అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం చాచా జీగా పేరుగాంచిన పిల్లలు అంటే అత్యంత ఇష్టమైన జవహర్ లాల్ నెహ్రూ జయంతి కార్యక్రమంలో భాగంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్మోహన్, అమరేందర్‌రెడ్డి, కృష్ణయ్య, చైతన్యలత, శ్రీధర్‌కుమార్, నల్లమేకల వెంకయ్య, గుడిపాటి కోటయ్య, కరీం, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుపై ట్రైనీ కలెక్టర్ల అధ్యయనం

త్రిపురారం, నవంబర్ 14 ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి,



సంక్షేమ పథకాల అమలుపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసేందుకు మండలంలోని నీలాయిగూడెం గ్రామంలో ట్రైనీ కలెక్టర్ల బృందం సోమవారం విచ్చేసింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ అలివేలుమంగమ్మ, ఎంపిఓ దూపాటి బిక్షంరాజు, సర్పంచ్ ముడిమాల కొండమ్మలు వారికి అవసరమైన వసతి, తదితర ఏర్పాట్లను చేశారు. ఈనెల 14 నుండి 17 వరకు గ్రామంలో అన్ని ప్రభుత్వ విభాగాల్లో అమలవుతున్న పథకాలు, లబ్ధిదారులతో ముఖాముకి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమాల బుచ్చిరెడ్డి, విఆర్ఎలు కళ్యాణి, నాగమణి, అశావర్కర్లు, స్వయం సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించండి..మద్దతు ధర పొందండి

త్రిపురారం, నవంబర్ 14 ప్రభాతవార్త



రైతులు మద్య దళారులను నష్టపోకుండా ప్రభుత్వం వారు పండించిన ధాన్యానికి మద్దతు ధర కలిప్పించేందుకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించే ధాన్యంలో నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దదేవులపల్లి, డొంకతండా గ్రామాల్లో మండల సమాఖ్య అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎపిఎం అశోక్‌కుమార్, సర్పంచులు ఠాకూర్ బాలరాణిబాయి, ధనావత్ మంగమ్మలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అంబటి రాము, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, అ పార్టీ జిల్లా నాయకులు మర్ల చంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ గుండెబోయిన వెంకన్నయాదవ్, సిఆర్‌పి రేణుక, సిసి దేవ్‌సింగ్ సంఘ బంధం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

మోటకొండూర్, నవంబర్ 14 ప్రభాతవార్త :

మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో మరియు మహాత్మా జ్యోతిబా పూలే బిసి బాలికల గురుకుల పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని గుర్తించిన మహనీయుడు పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ అన్నారు. ఆయనకు పిల్లలంటే అమితమైన ప్రేమ అన్నారు. ధనిక, పేద అనే బేదం లేకుండా ప్రతీ ఒక్కరూ చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అందుకోసమే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వివిధ గ్రామాల్లోని ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ జ్యోతి, ప్రధానోపాధ్యాయులు రఘురాంరెడ్డి, ఉపాధ్యాయులు శైలజ, అరుణ, లీలావతి, గీత, లక్ష్మి, నవనీత, నర్మద, బాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.



## బాలికల విజ్ఞానం మన దేశ సంపద

భువనగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త :

బాలబాలికల విజ్ఞానం, సాంస్కృతి మనదేశ భవితవ్యం అని ప్రదాన జూనియర్ సివిల్ జడ్జ్ నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా భువనగిరి న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల బాలికలు నేటి సమాజంలో సాంకేతికతపై అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రుల మాట వింటూ విద్యకు పాటుపడాలని బాలలకు చట్టపరంగా ఉన్న హక్కుల గురించి తెలిపారు. భువనగిరి న్యాయసేవా సమితి పాఠశాల బాల లకు రాజ్యాంగ హక్కులు, విధులు అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో నైపుణ్యత ప్రదర్శించిన విద్యార్థులు సదాఫ్ ఫాతిమ, సిహెచ్ చందన, ఆర్.అనూషలకు పుస్తక బహుమతులు అందజేశారు. ఈ పుస్త కాలను సంఘ సేవకర్త మాటూరి బాలేశ్వర్ బహుకరించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.



## ఉపాధి హామిపై సమీక్షా సమావేశం

ఆత్మకూర్(ఎం), నవంబర్ 14 ప్రభాతవార్త :



మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉపాధిహామి సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ యాదగిరి మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ఉపాధిహామి పనులు కల్పించాలని, క్రీడా ప్రాంగణాలకు స్థలాన్ని పరిశీలించాలని కోరారు. ప్రతిరోజు గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిఓ పద్మావతి, ఏపిఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :

అభినవ యూత్ అసోసియేషన్ 4వ వార్షికోత్సవంలో భాగంగా పురపాలక కేంద్రంలోని 6వ వార్డుకు చెందిన ఇటీవల మరణించి దుద్దుకురి నర్సింహ కుటుంబానికి రూ.4500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కర్నాల గణేష్, ఉపాధ్యక్షులు జోగు రవీందర్, సహాయ కార్యదర్శి వేముల నరేష్, వల్లాల బాల్‌రాజు, కొయ్యడ లింగస్వామి, రచ్చ కుమార్, సాయికుమార్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వీట్లు పంపిణి

ఆత్మకూర్(ఎం), నవంబర్ 14 ప్రభాతవార్త :



బాలల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్‌వాడి సెంటర్లలో టిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ విద్యార్థులకు చాక్లెట్లు, పెన్సిల్లు, ఎరైజర్స్ పంపిణి చేశారు. విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రాదాన్యత ఇస్తుందన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

చౌటుప్పల్, నవంబర్ 14 ప్రభాతవార్త



భారత మాజీ ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చౌటుప్పల్ శాఖా గ్రంధాలయంలో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, గోశిక రవి, బొబ్బిళ్ల శ్రీనివాస్, ఎస్.డి.ఇబ్రహీం, సిలివేరు కృష్ణ, ఎండి.ఖలీల్, తడక చంద్ర కిరణ్, రహీమ్, అనిత తదితరులున్నారు. అదే విధంగా స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో మాజీ ప్రధాని నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఇంచార్జీ ప్రిన్సిపల్ మణిమాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## పాఠశాల విద్యార్థులకు టై,బెల్టుల పంపిణి

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :

పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలల ఉన్నత పాఠశాల విద్యార్థులకు చిల్డ్రన్స్‌డే సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన బొడ్డు ప్రసాద్ టై,బెల్టులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల గంగాధర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌రెడ్డి, సోమిరెడ్డి, యాదయ్య, వెంకట్‌నారాయణ, రమేష్‌రెడ్డి, గోపయ్య, సంపత్‌కుమార్, రాదారాణి, దనమ్మ, బావన, కవిత, నగమణి, ప్రేమలత, స్వాతి, శ్రీనాద్, సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార వారోత్సవాలు

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :

సహకార వారోత్సవాల్లో భాగంగా పురపాలక కేంద్రంలోని పోచంపల్లి కోఆపరేటీవ్ అర్బన్ బ్యాంకులో సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ కర్నాటి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ దేశ ఆర్థిక అభివృద్దిలో సహకార వ్యవస్థ పాత్ర కీలకమైందన్నారు. సహకార వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని, దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ సూరెపల్లి రమేష్, డైరెక్టర్లు సీత దామోదర్, బోగ విజయ్‌కుమార్, తిర్క కృష్ణ, లక్ష్మీనారాయణ, నల్లస్వామి, కవిత, అర్చన, రాపోలు వేణు, బాస్కర్, సినియర్ మేనేజర్ రాంబాబు, మేనేజర్ రాచకొండ మదుసూదన్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చలకట్ల సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

భువనగిరి టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త :

భువనగిరి పచ్చలకట్ల సోమేశ్వరాలయంలో కార్తీక మూడవ సోమవారం పురస్కరించుకుని ప్రత్యేక అభిషేకాలు, అన్నపూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం దాత శెట్టిగారి శ్రీకాంత్, ధర్మాయి దేవేందర్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కాలేరు లక్ష్మణ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, సురేష్, మాజి ఆలయ కమిటి చైర్మన్ కాలేరు వినోద్‌కుమార్, నీలం రమేష్, కొల్లూరి రాజు, నాగరాజు, దల్‌జీత్‌సింగ్, మాయ ప్రభాకర్, పాముకుంట్ల రవీందర్, మహేష్ గౌడ్, సురేష్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వోదయ మండలి అధ్యక్షులు బెదిరె అరవింద్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :

సర్వసేవా సంఘ్ ఆలిండియా సర్వోదయ మండలి జాతీయ సమావేశాలను 88వ ఆదివేశన్ పోచంపల్లిలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో 28 రాష్ట్రాల అధ్యక్ష,కార్యదర్శులు, 200 మంది ప్రతినిదులు పాల్గొన్నారు. మొదటి భూదాత బెదిరె రాంచంద్రారెడ్డి మనవడు బెదిరె అరవిందరెడ్డిని ఈ సమావేశంలో ఆలిండియా సర్వసేవా సంఘ్ అధ్య క్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనను అధ్యక్షులుగా ఎన్నుకోవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. వినోబాబావె ఆశయాలకు అనుగుణంగా మహాత్మా గాంధి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. భూదాన భూముల ఆక్రమాలకు అన్యాయాలకు తావివ్వకుండా చూస్తామన్నారు. ఈ కార్య క్రమంలో శ్రీకృష్ణ గౌడ్, అందోజు రవీంద్రాచారి, ముత్యాల యాదిరెడ్డి, సైదులు పాల్గొన్నారు.

## వడపర్తిలో బాలల దినోత్సవం

భువనగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త :



మండలంలోని వడపర్తి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి బాలలను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని భావి భారత అభివృద్ది బాలలపై ఆదారపడి ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో వార్డు సభ్యులు ఎర్ర మహేష్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు గుర్రం రాజు, ఉపాధ్యాయులు బి.శైలజ, జె.ఉపేంద్రాదేవి, రమేష్, కె.బాస్కర్, అంగన్‌వాడి టీచర్ రజిని పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో ఎమ్మెల్యే కూసుకుంట్లకు ఘన స్వాగతం

చౌటుప్పల్, నవంబర్ 14 ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల్లో విజయం సాధించి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నియోజకవర్గ పర్యటనలో భాగంగా సోమవారం



తొలి సారిగా చౌటుప్పల్‌కు వచ్చిన కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి చౌటుప్పల్‌లో టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మోటార్ సైకిల్ ర్యాలీల ద్వారా చండూరుకు వెళ్లారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు నిరంజన్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ నుండి బహిష్కరించండి

మోత్కూర్, నవంబర్ 14 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా ఎంపిగా గెలిచిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మునుగోడు బై ఎలక్షన్‌లో పాల్వాయి శ్రవంతికి మద్దతు ఇవ్వకుండా పార్టీని మోసం చేసిన ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ గౌడ్ కోరారు. సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి గెలుపుకు పనిచేయకుండా ఆస్ట్రేలియా పర్యటనలో ఉండి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన వెంకట్‌రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు. అనంతరం మండల కాంగ్రెస్ కార్యకర్తలు మూకుమ్మడిగా వెంకట్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెగోని రాంచంద్రుగౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, రాచకొండ బాల్‌రాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కారుపోతుల వెంకన్న, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కారుపోతుల



శ్రీనివాస్, గనగాని అంజయ్య, అన్నెపు నర్సింహ, పురుగుల యాదగిరి, పసునూరి రమేష్, పట్వారి అంజయ్య, ఉయ్యాల అంజయ్య, కూరెళ్ల నర్సింహ, బందెల రవి, గుండ రవి, శ్రీను, యాదగిరి, కన్నెబోయిన వెంకన్న, మర్రి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల పాదయాత్రను అడ్డుకోవడం హేయమైన చర్య

భువనగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త :



కరీంనగర్ జిల్లా ధర్మపురిలో కొనసాగుతున్న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత వైఎస్ శర్మిల ప్రజా పాధయాత్రను తెరాస నాయకులు అడ్డుకోవడం తీవ్రంగా ఖండిస్తున్నామని వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్ పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసు కోవడానికి శర్మిల చేస్తున్న పాదయాత్రకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్లలేక పాదయాత్రను అడ్డుకోవడం సబబు కాదని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ప్రశ్నించే గొంతును నొక్కు తున్నారని అన్నారు. ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే ప్రజల సమస్యలు పరిష్క రించాలే కానీ పాదయాత్రను అడ్డుకుని టెంట్లను చింపివేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. రాజేశేఖర్‌రెడ్డి బిడ్డగా తాటాకు చప్పుళ్లకు బయపడేది కాదని, రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని అన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమావేశాన్ని జయప్రదం చేయండి

భువనగిరి టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త :



ఈ నెల 16న మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దాసరి పాండు పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఏళ్ల తరబడిగా మున్సిపల్ పట్టణంలో అనేకమంది ఎస్సి,ఎస్టి,బిసి మైనార్టీ కులాలకు సంబందించిన కార్మికులు పనిచేస్తు శుభ్రం చేస్తున్నారని, నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డిజిల్ ధరల వల్ల ప్రభుత్వాలు చెల్లిస్తున్న వేతనాలు సరిపోక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని వెంటనే కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మినారాయణ, రవి, కొండయ్య, కుమార్, నర్సింహ, శాంతమ్మ, వరమ్మ, లక్ష్మినర్సమ్మ, రాధ, రేణుక, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భారత వైమానిక ధళంలో ఉద్యోగ అవకాశాలు

భువనగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త :

భారత వైమానిక ధళం అగ్నివీర్‌లో ఉద్యోగ అవకాశం పొందుటకు పెళ్లికాని ఆసక్తి గల యువతీ యువకులు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నవారికి జనవరి 18వ తేది నుండి జనవరి 24 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించబడుతుందని దీనికోసం 17 నుండి 21 సంవత్సరాలు మద్య వయస్సు ఉండాలని అన్నారు. అర్హతలు కలిగిన యువతీయువకులు భారత వైమానిక ధళంలో చేరుటకు ఎగ్జామ్ ఫీజు రూ.250 కట్టి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బాలల దినోత్సవం

భువనగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త :



భారతదేశ స్వాతంత్రంలో జైలు జీవితాన్ని గడిపి ఆగర్భ శ్రీమంతుడైన జవహార్‌లాల్ నెహ్రు దేశ ప్రజల కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పాల్గొని 15 సంవత్సరాలు జైలు జీవితం గడిపి 16 సంవత్సరాలు దేశ ప్రధానిగా సేవలు అందించిన జవహార్‌లాల్ నెహ్రు అడుగుజాడల్లో నడవాలని మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్‌లు పేర్కొన్నారు. స్థానిక ఏరియా హాస్పిటల్ వద్ద బ్రిల్లియంట్ గ్రామర్ స్కూల్‌లో కాంగ్రెస్ పార్టీ అనుబంద సంస్థల ఆద్వర్యంలో నెహ్రు జయంతి ఉత్సవాలను మరియు బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్ల పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పడిగెల రేణుక ప్రదీప్, సిర్పంగ చందు, ఏడుమేకల మహేష్ యాదవ్, మదు, వడిచర్ల శరత్ యాదవ్, ఉపెందర్, ఊదరి శ్రీనివాస్, ప్రధానోపాద్యాయులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

అడ్డగూడూర్, నవంబర్ 14 ప్రభాతవార్త :



మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోవిందపురం సెంట్ విన్‌సెంట్ పల్లోటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బారత తొలి ప్రధాని, స్వతంత్ర సమరయోధులు జవహార్‌నెహ్రు జయంతి సందర్భంగా బాలబాలికలకు క్రీడోత్సవాలను నిర్వహించారు. అడ్డగూడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లోటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, స్వీట్లు తుంగతుర్తి బార్ కౌన్సిల్ అధ్యక్షులు అన్నెపర్తి జ్ఞాన సుందర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి బావి బారత పౌరులని, స్వతంత్ర సంగ్రామంలో జవహార్ నెహ్రు చేసిన సేవలు ఎంతో ఆదర్శప్రాయమని, ఇప్పటి నుండే మహనీయుల స్పూర్తిని, చరిత్రను పిల్లలను తెలియజేస్తే ఆదర్శంగా తీసుకుని జివితంలో రానిస్తారన్నారు. తల్లిదండ్రులు లేని ఇద్దరు విద్యార్థులకు నోట్‌బుక్స్ నిమిత్తం రూ.2 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గూడెపు పాండు, వల్లంబల్ల రవీందర్‌రావు, బాలెంల సురేష్, బొమ్మగాని లక్ష్మయ్య, బిసి సెల్ మండల అద్యక్షులు బండి మదుగౌడ్, పాఠశాల ఉపాద్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ ఎంతో విలువైనది

మోత్కూర్, నవంబర్ 14 ప్రభాతవార్త :



మనిషి జీవితంలో విద్యార్థి దశ ఎంతో విలువైనదని తిరిగి రానిధని పాఠశాల జీవితం ఎన్నో స్మృతు లతో కూడుకున్నదని లిటిల్ ఫ్లవర్ ప్రిన్సిపాల్ ఓ. సత్యనాధ్ అన్నారు. సోమవారం బాలల దినోత్సవం సందర్భంగా మోత్కూర్ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో విద్యార్థులకు వెల్‌బేబి షో, ముగ్గుల పోటీలు, డ్రాయింగ్, చెస్, క్యారమ్, ఉప న్యాసం, నృత్య పోటీలు నిర్వ హించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పండిత్ జవహార్ లాల్ నెహ్రు జన్మదినం సంద ర్భంగా బాలల దినోత్సవాన్ని పుర స్కరించుకుని ఆలయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులు భారతమాత, నెహ్రు, సోల్జర్, పోలీస్, తెలంగాణ అమ్మాయి, కేరళ కుట్టి, శ్రీకృష్ణుని వేషదారణలతో ప్రేక్ష కులను, తల్లిదండ్రులను వేశాధరణతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపా ద్యాయులు కోమటి మత్స్యగిరి, పోలెపాక కృష్ణ, నిలిగొండ సైదులు, ప్రతా ప్, రవిచందర్, శోభ, అనిత, సభిత, మౌళి, లావణ్య, స్వప్న పాల్గొన్నారు.

## చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు

మోటకొండూర్, నవంబర్ 14 ప్రభాతవార్త :



మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన చిట్టిమల్లె సంధ్య, దర్శనాల రేఖ, దీక్షిత్‌లకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున బహుమతులు అందజేశారు. పాఠశాలలో ఇబ్బంది పడుతున్న మరో ఇద్దరు విద్యార్థులు మందు చదువులకు దాత ఎర్రవెల్లి కిరణ్‌కుమార్ రూ.10 వేల చొప్పున సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు పంతం వెంటకేశ్వరరావు, దాతలు యువ్వగాని లక్ష్మినారాయణ, యువ్వగాని వెంకటేశ్, ఎస్ఎంసి చైర్మన్ బబ్బూరి కృష్ణమూర్తి, ఉపాద్యాయులు గడసందుల మదుసూదన్, వడ్డెపల్లి సుదర్శన్, మదుసూదన్, పరమేష్, ఉపాద్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

మోత్కూర్, నవంబర్ 14 ప్రభాతవార్త :

మోత్కూర్ మున్సిపాలిటి పరిధిలోని ఆరేగూడెం గ్రామంలో సిసి రోడ్లను మోత్కూర్ మార్కెట్ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్దే తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ లక్ష్యమని అందులో భాగంగా మోత్కూర్ మున్సిపాలిటి పరిధిలోని ప్రతీ వీధిలో సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు కౌన్సిలర్ వనం స్వామి, మున్సిపాలిటి ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశం, దేవరపల్లి నర్సిరెడ్డి, కొనతం లింగారెడ్డి, కొనతం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామ సర్వేలో వడాయిగూడెం మొదటిస్థానం

భువనగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త :

భువనగిరి మండలంలో ఆదర్శ గ్రామం ఎంపిక కోసం అధికారికంగా నిర్వహించిన అభివృద్ధి సర్వేలో వడాయిగూడెం గ్రామం 100 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. 2వ స్థానం చందుపట్ల, 3వ స్థానం సిరివేణికుంట, 4వ స్థానం మన్నెవారి పంపు, 5వ స్థానం బస్వపురం నిలిచాయి. ఈ సందర్భంగా సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామం అభివృద్దికి సహకారించిన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి, ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి, జెడ్పిటిసి బీరుమల్లయ్య, ఎంపిటిసి రాంపల్లి కృష్ణగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## టీఎస్‌యుటిఎఫ్ సూర్యాపేట 4వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*మోతె:*

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లోని ఏ 1 ఫంక్షన్ హాల్ కామ్రేడ్ నాగాటి నారాయణ ప్రాంగణంలో ఈ నెల 20, 21వ తేదీలలో నిర్వహించనున్న టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట 4 వ జిల్లా మహాసభల పోస్టర్ ను టీఎస్ యుటిఎఫ్ మోతె మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామిళ్ళగూడెం నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఏ .శీనయ్య, మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ అధిక సంఖ్యలో హాజరై మహాసభలను మరియు విద్యా సదస్సు ను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. మండల ప్రధాన కార్యదర్శి డి నరేందర్ మాట్లాడుతూ ప్రమోషన్లను బదిలీలను వెంటనే చేపట్టాలని , పెండింగ్లో ఉన్న డిఏ లను మంజూరు చేయాలని, 317 జీవో బాధితుల అప్పీల్స్ ని వెంటనే పరిష్కరించాలని, సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో జువీగిగి జిల్లా కన్వీనర్ డి లాలు, సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి, ఆర్ కృష్ణ ,లక్ష్మీనారాయణ, ప్రసాద్ ఉపేందర్, లింగారెడ్డి, రఫీ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఆర్‌టీసి బస్సులను పునరుద్ధరించాలి

*రామన్నపేట, నవంబరు14 ప్రభాతవార్త*

రామన్నపేట మండలంలోని అన్ని రూట్లలో ఆర్‌టీసి బస్సులను పునరుద్ధరించాలని బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్దులు విద్యకు దూరమవుతున్నారని ఎస్.ఎఫ్.ఐమండల అద్యక్ష, కార్యదర్శులు మేకల జలేంధర్, బండ్ల పవన్‌లు అన్నారు. సంఘం ఆద్వర్యంలో సోమవారం స్దానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దారుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండలంలో అమ్మనబోలు, కక్కిరేణి, వేములకొండ, వెల్లంకి రూటు గ్రామాల నుంచి సుమారుగా 500మంది విద్యార్దులు మండల కేంద్ర్రట, జిల్లా కేంద్రంలో విద్యనభ్యసిస్తున్నారని, కరోనా అనంతరం ఇప్పటి వరకు బస్సులను పునరుద్దరించలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లంకొండ ఉదయ్, కంభాలపల్లి మహేష్, కళ్ళెం గోవర్దన్, పందుగ శివశంకర్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు అందజేత

*చిట్యాల రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త*

జాతీయ బాలల దినోత్సవం సందర్బంగా మండలంలోని సుంకెనపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అక్షర కళాభారతి స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపకులు, ఉపసర్పంచ్ బాతరాజు రవీందర్ 60 మంది విద్యార్థులకు సోమవారం పెన్నులు, పెన్సిళ్లు, బాక్సులను అందజేశారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధానిగా నెహ్రూ దేశానికి చేసిన సేవలు, పిల్లలకు ఆయనకున్న ప్రేమను విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, ఉపాధ్యాయులు శాంతకుమారి, రాధి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి అవగాహన కార్యక్రమం

*నల్లగొండ టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త*

ఎంజి యూనివర్సిటీ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో సోమవారం ఇంజనీరింగ్, ఎంసీఎ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. టెక్నిటెల్ సొల్యూషన్స్‌తో జరిగిన ఒప్పందం ప్రకారం సదరు సంస్థ విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా నైపుణ్యం, అభివృద్ధికై శిక్షణా తరగతులు నిర వ్రహించనున్నట్లు తెలిపారు. ఈ అవగాహన ఒప్పందంలో టెక్నిటెల్లి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో జయసింహారెడ్డి, శ్రీనివాస్, రవి, తేజ, సందీప్‌రెడ్డి, ముజాహిద్‌ఖాన్ బృందం పాల్గొన్నారు. తమ సంస్థ యొక్క విధులు, ప్లేస్‌మెంట్ అవకాశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, డాక్టర్ ప్రశాంతి, అల్వాల రవి, డాక్టర్ అంజిరెడ్డి, అధ్యాపకులు మౌనిక, స్వర్ణలత, ఆదిలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకులంలో ఘనంగా బాలల దినోత్సవం

*దేవరకొండ*

దేవరకొండ మండలం కొండ భీమనపల్లి పరిధిలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలుర గురుకులంలో సోమవారం భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన పురస్కరించుకొని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజిత , ఏటీపీ గోపాలకృష్ణ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రజిత మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని , ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలని దాని కొరకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని సూచించారు, ఈ వేడుకల్లో విద్యార్థులు వివిధ నాయకుల వేషధారణలో అలరించారు,

## బాలల భవిష్యత్తు కు బాటలు వేయడం అభినందనీయం

*మోతె:*

బాలల భవిష్యత్తు కు పునాదులు వేయడం అభినందనీయ మని యంఈఓకె గోపాల్ రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని నరసింహా పురం గ్రామంలో జరిగిన బాలల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన ఊరికి సేవ చేసే అవకాశం రావడంతో గ్రామ సర్పంచిగా సేవలందిస్తున్న కీసర లక్ష్మీ రాఘవ రెడ్డి లు 14 లక్షల ఆర్థిక సహకారం తో గ్రామంలో రెండు తరగతి గదులని సొంత డబ్బులతో నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించడం పిల్లల భవిష్యత్తు పై ఎంతో ఆశ ఉన్నదని అందుకు ప్రతి ఒక్కరు గ్రామ సర్పంచ్ కీసర లక్ష్మీ రాఘవ రెడ్డి ని అభినందించాల్సిన అవసరం ఉందని చెప్పారు .అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు ఇతర సామాగ్రిని అందించారు, ఈ కార్యక్రమంలో హెచ్ యం సత్యనారాయణ రెడ్డి,ఉప సర్పంచ్ బుల్లి, కె మంజుల ,విజయ్ కుమార్ రెడ్డి , విజయ్, అమరేందర్ రెడ్డి, గుల్ల శీను , బొల్లం మల్లయ్య, కొండ లక్ష్మయ్య, కార్యదర్శి నాగలక్ష్మి,ఉపాద్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

### వివిధ వేషధారణలతో ఆకట్టుకున్న విద్యార్థులు

*పెన్‌పహాడ్ నవంబర్ 14 ప్రభాతవార్త:*

భారత దేశం మొదటి ప్రధాన మంత్రి చాచా నెహ్రు జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని మండల పరిధిలోని అనాజీపురం మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ గుంజా ప్రమీల ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా ఆటలు,పాటలు,వివిధ సంస్కృతి కార్యక్రమాలతో పాటు వివిధ వేశధారణలు గావించి చూపరులను కనువిందు చేశారు బాలబాలికలను నాలుగు గ్రూపులుగా చేసి పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ప్రమీల తెలిపారు ఈ పోటీల్లో గెలుపు ఓటమిలను నిర్ణహించేందుకు గ్రామంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,నాగమణిలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు అనంతరం నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మ గుడిని సందర్శించిన మిర్యాలగూడ విద్యార్థులు

*చిట్యాల రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త*

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడకు చెందిన బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కనున్న మహాత్మా గాంధీ గుడిని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడి నిర్మాణం, విశిష్టతను గురించి తెలుసుకుని ఆశ్చర్యపోయామన్నారు. దేవుళ్ల వలె గాంధీజిని పూజించడం ఆయన గొప్పతనమని, ప్రపంచ వ్యాప్తంగా గాంధీని కీర్తిస్తున్నారని, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి విద్యార్థులకు వివరించారు. గాంధీ సిద్దాంతాలు నేటికీ ఆచరణీయమని, స్వాతంత్ర్యాన్ని తెచ్చిన గొప్ప మహనీయుడు గాంధీ అని కొనియాడారు. ఈ సందర భ్ంగా విద్యార్థినిలు గాంధీ సిద్దాంతాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉప్పల పద్మ, అబీబా, సునంద, కవిత, చంద్రకళ, జ్యోతి, అస్మత్, తార, గోపారపు రాజు, అలీ, భాస్కర్‌రెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

*దేవరకొండ*

ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా నూతన కమిటీని ఆదివారం కొండమల్లేపల్లి లో జరిగిన 10వ మహాసభలో ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి దేవరకొండ పట్టణంలో సోమవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు, జిల్లా అధ్యక్షులుగా నూనె రామస్వామి, ఉపాధ్యక్షులుగా కె ఎస్ రెడ్డి, ఎండి సహిద్, పానేమ్ వెంకటరావు, దొటి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా పల్లా దేవేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా నూనె వెంకటేశ్వర్లు, యడమ సుమతమ్మ, బరిగల వెంకటేష్, కోశాధికారిగా దినకొండ వెంకటేశ్వర్లు, మరో 39 మంది జిల్లా కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ప్రకటించారు, ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏఐటీయూసీ బలోపేతానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలి అన్నారు, కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, మహాసభలో కార్మికుల సమస్యల డిమాండ్లపై పలు తీర్మానాలు చేయడం జరిగిందని వెల్లడించారు, ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నీల వెంకటయ్య, అలమొని మల్లయ్య, ఎండి మైనుద్దీన్ తదితరులు ఉన్నారు,

## పౌండేషన్ ద్వారా స్వీపర్ వేతనం అందజేత

*నాగారం నవంబర్ 14*

మండల పరిధిలోని ఢీకొత్తపల్లి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్ వెంకటమ్మకు ఎస్ ఫౌండేషన్ ద్వారా వచ్చిన వేతనం 4000 రూపాయలను అందివ్వడం జరిగిందని హెచ్ఎం కృష్ణయ్య సోమవారం తెలిపారు. వెంకటమ్మ ఎస్ పౌండేషన్ యాజమాన్యానికి మరియు నాగారం మండల వైస్ ఎంపీపీ మణిమాల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హెచ్ఎం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ పౌండేషన్ కు. ఉపాధ్యాయుల తరఫున విద్యార్థుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మద్యం వ్యాపారులు

### విలువైన మద్యాన్ని కల్తీ చేస్తున్న అక్రమార్కులు

### ధనార్జనే ధ్యేయంగా వ్యాపారం సాగిస్తున్న వైనం

### చోద్యం చూస్తున్న సంబందిత అధికారులు

*రామన్నపేట, నవంబరు14 ప్రభాతవార్త*

అక్రమార్జనే ధ్యేయంగా ఇక్కడి మద్యం వ్యాపారులు వ్యవహరిస్తున్న తీరుతో వినియోగదారులను నిలువనా దోపిడి చేస్తుండటం పరిపాటిగా మారింది. మండల కేంద్రంలో నాలుగు వైన్స్ దుకాణాలు ఉండగా మండల వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో సుమారు పది నుండి పదిహేను వరకు బెల్టుషాపులు నడుస్తున్నాయి. ఏకంగా మండల కేంద్రంలో సుమారు ఇరవై వరకు బెల్టుషాపులు నడుస్తున్నా కనీసం సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరం. కాగా విలువైన మద్యం బాటిల్ల నుండి మద్యాన్ని తీసి తక్కువధర అయిన మద్యాన్ని వాటిల్లో నింపి వైన్స్ వ్యాపారులు అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని, వినియోగదారులు పలుమార్లు సంబంధిత అధికార్లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు మద్య ప్రియులు ఆరోపిస్తున్నారు. ఇదే కాకుండా బెల్టుషాపులకు భారీ ఎత్తున ఆటోలలో మద్యాన్ని తరలిస్తుండటం పరిపాటిగా మారిందని, బాహాటంగా ఇలాంటి అక్రమ వ్యాపారం జరుగుతున్నా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటం పట్ల పలువురు మద్యం ప్రియులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ మద్యం దుఖాణాలు భువనగిరి–చిట్యాల మీదుగా వెళ్ళే ప్రధాన రహదారిపై ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదర్కొండటంతో పాటుగా సమీపంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలల్లో చదివే విద్యార్దినీ విద్యార్దులు ఈ మద్యం దుఖానాలతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్దినీ, విద్యార్దులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై స ంబందిత ఉన్నతాదికారులు వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.

## ఘనంగా వాస్విక్ ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవం

*చిట్యాల రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త*

వాస్విక్ ఫౌండేషన్ తృతీయ వారి ్షకోత్సవ వేడుకలను మండలంలోని వెలిమినేడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులతో కలిసి ఆ ఫౌండేషన్ సభ్యులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు చిన్నారులకు సమకూర్చిన రాత పుస్తకాలు, పెన్సిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు ఆరూరి శ్రీశైలం, ప్రజాపతి, అంగన్వాడీ టీచర్లు పద్మ, అండాలు, సునీత, ధనలక్ష్మి, రేణుక, సభ్యులు నర్సింహా, నిరంజన్, రమేష్, శ్రవణ్, శివ, కిరణ్, లింగస్వామి, ప్రణీత్, చందు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆర్థిక బలోపేతానికి సిఎం కెసిఆర్ కృషి

*అనంతగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు శాంతినగర్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు, రైతుభీమా పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. దళారుల బెడద అరికట్టేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు వేనేపల్లి వెంకటయ్య, బద్దం కృష్ణారెడ్డి, ఈదుల కృష్ణయ్యయాదవ్, మాజీ సర్పంచ్ వీరయ్య, మాజీ ఎంపిటిసి అఫ్జల్, గ్రామశాఖ అధ్యక్షులు చార్లెస్, గోపాల్‌రెడ్డి, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి భావం పెంపొందించేలా భక్తులకు అన్నదానం

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త*



పవిత్ర కార్తీక మాస పూజల్లో భాగంగా మిర్యాలగూడ మండలం అలగడప శివారులోని ఎన్ఎస్పి క్యాంపుకాలనీలో సోమవారం భక్తులకు అన్నదానం చేపట్టారు. రామాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం అన్నదానం చేపట్టగా సమీప గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు హాజరయ్యారు. భక్తి భావం పెంపొందించేలా గ్రామస్తులందరు కలిసి ప్రతి ఏటా కార్తీక మాసంలో అన్నదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ కోటేష్, ఉమా మహేశ్వర్రావు, సుబ్బారావు, రాంబాబు, శ్రీనివాసరావు, ఫణి, శివ, రవితేజ, శ్రీలక్ష్మి, రజిని, గాయత్రి, రమణ, బాలు, గోపి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు కళాశాల బెంచిలకు రూ.70వేల వితరణ

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త*

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1985-87 సంవత్సరంలో



ఎంపిసి గ్రూపు పూర్వ విద్యార్థులు మొదటిసారి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అలనాటి లెక్చర్లను శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. తెలుగు లెక్చరర్ రామారావు, మ్యాస్ లెక్చరర్ తెడ్ల ధనుంజయ, పిడి రామచంద్రయ్యలు హాజరయ్యారు. అనంతరం ధనుంజయ మాట్లాడుతూ కాలం మారిపోయిందని, కళాశాలలో వసతులు కరువయ్యాయని, విద్యార్థులు కూర్చోవడానికి బెంచీలు కూడా లేవని, ఉపన్యసిస్తూ మంచి స్థితిలో ఉన్న వారు కళాశాకు బెంచీలు అందజేయమని కోరగా అప్పటికప్పుడు రూ.70వేలు సమకూర్చి ధనుంజయ ద్వారా కళాశాల ప్రిన్సిపాల్ ధన్‌రాజ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోళ్ల శ్రీనివాస్, సత్యనారాయణ, కందుకూరి వెంకటేశ్వర్రావు, పుట్నం రామ్‌కమల్, నల్లమల్ల శ్రీనివాస్‌రావు, హన్మంతరావు, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాసశర్మ, సంధ్యారాణి, కిరణ్‌కుమార్, గోళ్ల రమాదేవి, రంగా శ్రీనివాస్, రంగా భవాని, గోపాల కృష్ణమూర్తి, గౌరు ప్రభాకర్, నరసింహస్వామి, సత్యనారాయణ, శ్రావణ్‌కుమార్, విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బిఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో అయ్యప్పలకు అన్నదానం

### -అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభం చేసిన ఎమ్మెల్యే సతీమణి జయ



*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 14 ప్రభాతవార్త*

ఎన్‌బిఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో మిర్యాలగూడ అయ్యప్ప స్వామి అలయంలో మాలధారులకు చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సతీమణి జయ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. 15వరోజు చేపట్టిన అన్నప్రసాదం పంపిణీని అమె స్వాములకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో చేకూరి రమేష్, చేకూరి కళ్యాణి, నల్లమోతు సాంబశివరావు, చేకూరి సందీప్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), పెద్ది శ్రీనివాస్‌గౌడ్, బాసాని గిరి, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, పత్తిపాటి నవాబ్ తదితరులు

## స్వామివారికి ప్రత్యేక అలంకరణలు

*సూర్యాపేట నవంబర్ 14 ప్రభాతవార్త*



పట్టణంలోని విద్యానగర్లో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు వేకువ జామున నుంచే ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో స్వామివారికి కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి సతీష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

*తుంగతుర్తి ప్రభాతవార్త*

రాష్ట్రంలోని నిరుపేదలకు పార్టీలకతీతంగా సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం చరిత్రాత్మకం అని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్యలు అన్నారు. నియోజవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సహకారంతో మండల పరిధిలోని సింగారం తండా గ్రామానికి చెందిన పాతులోతు కుమార్ కు మంజూరైన 49,500 రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు తో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు సీతయ్య మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని అన్నారు. పార్టీలతో, రాజకీయాలతో సంబంధం లేకుండా తమ దృష్టికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే సహకారం తో చెక్కులు ఇప్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చేరుకు సృజనా పరమేష్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, దేవాలయ కమిటీ చైర్మన్ ముత్యాల వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ రమేష్ గౌడ్, పులుసు వెంకటనారాయణ గౌడ్, ఎల్ల బోయిన బిక్షం,గోపగాని శ్రీను, చెరుకు పరమేష్, జలంధర్, తడకమల్ల రవికుమార్, కటకం సూరయ్య, జలంధర్ గౌడ్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

*నాగారం నవంబర్ 14*

మండల పరిధిలోని ఫణిగిరి గ్రామం లో సీఎం సహాయాన్ని నుండి వచ్చిన చెక్కులను టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్ల పల్లి ఉప్పలయ్య లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకం ఆపదలో ఉన్న పేదవారికి ఎంత తోడ్పాటు అందిస్తుందని అన్నారు. మండలానికి చెందిన తాటి పెల్లి ధనమ్మకు 27 వేల చెక్కును, అవిలయ్యకు 32 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లెట్లపల్లి శ్రీనివాస్ శేఖర్ రెడ్డి రాములు ఆవుల సతీష్ నాతి మహేష్ జంపాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

### ఎమ్మెల్యే రామవత్ రవీంద్ర కుమార్

*దేవరకొండ,*

నేటి బాలలే రేపటి పౌరులని, మనం వేసే ప్రతి అడుగు మన పిల్లలకు మార్గదర్శకం కావాలని ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు, సోమవారం దేవరకొండ పట్టణంలో ఆక్స్ ఫోర్డ్ గ్రామర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు, చిన్నారులే దేశం యొక్క నిజమైన బలమని, మనం జీవించే సమాజానికి పునాది అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు, అటువంటి చిన్నారులకు మనం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి ఒక చదివేనని, అందుకుగాను చిన్నారుల భవిష్యత్తుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని వెల్లడించారు, భవితరాలకు మంచి భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా సమాజంలోని అన్ని వర్గాలు పనిచేయాలని పిలుపునిచ్చారు, బాలలను చదువుతోపాటు క్రీడాలలో కూడా రాణించాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు, అనంతరం కరాటే ఛాంపియన్స్ ట్రోఫీ ఎమ్మెల్యే అందజేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, రైతు బంధు అధ్యక్షుడు శిరందాస్ కృష్ణయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పున్నవెంకటేశ్వర్లు, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు,

## గ్రంధాలయాలు నేటి ఆధునిక భాండాగారాలు

*తుంగతుర్తి ప్రభాతవార్త:*

గ్రంధాలయాలు నేటి విజ్ఞాన భాండాగారాలని విద్యార్థి దశ నుంచే గ్రంథాలయానికి వెళ్లి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంధాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ అన్నారు.సోమవారం నియోజకవర్గ కేంద్రంలో గ్రంధాలయ వారోత్సవాలను పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.మొదటగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారోత్సవాల్లో భాగంగా 15 న పుస్తక ప్రదర్శన. 16న వ్యాసరచన పోటీలు. 17న పాటల పోటీలు. 18న పాఠశాలల స్థాయి విద్యార్థులకు క్విజ్ పోటీలు 19న మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీమతి ఇందిరాగాంధీకి నివాళులు. ముగ్గుల పోటీల నిర్వహణ 20న ముగింపు కార్యక్రమం బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. ఎస్ఐ డానియల్. ఎంఈఓ బోయిని లింగయ్య. లైబ్రరీయన్ రంగారావు. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య. గుండ గాని రాములు గౌడ్. కటకం వెంకటేశ్వర్లు. ఎంపీటీసీ-2 చెరుకు సృజన పరమేష్, దేవాలయ కమిటీ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వర్లు మార్కెట్ డైరెక్టర్లు గోపగాని శ్రీనివాస్ పులుసు వెంకటనారాయణ యాకయ్య సూరయ్య జలంధర్ భిక్షం గ్రంధాలయ పాలకవర్గ సభ్యులు కోదాటి సుధాకర్ రావు బొంకూరు శ్యాంసుందర్ మొగలగాని వంశీ బొంకురి ఎల్లయ్య తడకమల్ల రవికుమార్ బొంకూరి జలంధర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాయావతిపై గరికపాటి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

*తుంగతుర్తి ప్రభాతవార్త*

బీఎస్పీ అధినేత్రి కుమారి బెహంజీ మాయావతిపై గరికపాటి నరసింహారావు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని బహుజన సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ మహిళా కన్వీనర్ కమటం శోభాయ్ అన్నారు. ఈ మేరకు సోమవారం పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ... ప్రవచనాలు చెప్పుకుంటూ బ్రతుకును కొనసాగించే గరికపాటి మహిళలను కించపరిచేలా ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడడం సరికాదని, అన్నారు. నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు పాల్పడే రేపిస్టులకు గరికపాటి వ్యాఖ్యలు ప్రేరేపితంగా ఉన్నాయని మండిపడ్డారు. ఆడవారు వేసుకునే దుస్తులపై కాకుండా ముందు మీ ఆలోచన విధానాన్ని మీ వికృత ఆలోచనలు మార్చుకోవాలని సూచించారు. మహిళా అని చూడకుండా బీఎస్పీ అధినేత్రి మాయావతి తోపాటు మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో అన్ని మండలాలు, గ్రామాల పరిధిలో గరికపాటి దిష్టిబొమ్మను దహనం చేస్తామని హెచ్చరించారు.

## నాగార్జున పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

*నూతనకల్,*

మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో భారత ప్రథమ ప్రధానమంత్రి స్వాతంత్ర సమరయోధుడు పిల్లలంటే మక్కువ కలిగిన మహనీయుడు చాచా నెహ్రూ జన్మదిన వేడుకలను,బాలల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, పాటలు, నృత్య పోటీలు, క్రీడా పోటీలను నిర్వహించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో నెహ్రూ పాత్ర చాలా కీలకమైందని, ఉద్యమ సమయంలో అనేకసార్లు తన జీవితాన్ని జైల్లోనే గడపవలసి వచ్చిందని అయినప్పటికీ ఏమాత్రం భయపడకుండా తన పోరాటపటిమని చూపించి స్వాతంత్రాన్ని సాధించడం జరిగిందని స్వాతంత్ర భారతానికి మొట్టమొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్లాల్ నెహ్రూయే అని కొనియాడారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయులు గుర్రం, యాదగిరి గౌడ్, సందీప్, సాయిరాం, రమేష్ ,వీరన్న, వెంకన్న, రాజేశ్వరి, శ్రీలత, ఉమా, ప్రియాంక, మాధవి, స్వాతి, శ్వేత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా సైదులు

*పెన్‌పహాడ్ నవంబర్ 14 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అనాజీపురం గ్రామంలో నిర్వహించిన మత్స్య సహకార సంఘం కమిటీ ఎన్నికలో అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన నూకల సైదులు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికైన 9 మంది కార్యవర్గం సభ్యుల ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించగా ఉపాధ్యక్షడిగా మెరిగ లక్ష్మయ్య,కార్యదర్శిగా దాసరి పెద్ద అంజయ్య,కోశాధికారిగా దాసరి మట్టయ్య ఎన్నిక కాగా డైరెక్టర్లుగా లక్కపాక రాములమ్మ, నూకల మంగమ్మ,నిమ్మకాయల కోటయ్య, కలిమేళ రాములు,పొన్నెబొయిన సైదులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

భువనగిరి టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ వారోత్సవాలను గ్రంథాలయ కమిటి చైర్మన్ జడల అమరేందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వారోత్సవాలు ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయ పితామహులు ఎస్ఆర్ రంగనాథన్, జవహార్‌లాల్ నెహ్రు, సరస్వతీ చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వళన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జడల అరేందర్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, భువనగిరి ఎంపిపి నరాల నిర్మల వెంటస్వామి, జెడ్పిటిసి సుబ్బూరు బీరుమల్లయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలపుల అమరేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొనగా వక్తలు బట్టు రాంచంద్రయ్య, తిరునగరి రంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.సుదీర్, గ్రంథపాలకులు మదుసూదన్‌రెడ్డి, రుకోధర్, యాదగిరి స్వామి పాల్గొన్నారు. అలాగే నాయకులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, ఏవి కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రావు, మాటూరి బాలేశ్వర్, జంపాల అంజయ్య, పాలకుర్తి రాంమూర్తి, కాచరాజు జయప్రకాష్‌రావు పాల్గొనగా చిన్నపిల్లలు నృత్య ప్రదర్శణలు నిర్వహించారు.



## పారిశుద్ద్య సిబ్బందికి దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త :

భువనగిరి మున్సిపాలిటిలో రోడ్డు ఊడ్చుట, మురికి కాల్వలు శుభ్రం చేయుట, ఇంటింటి నుండి చెత్త సేకరించుటకు ఇతరాత్ర అత్యవసర పారిశుద్ద్య పనులు చేయుటకు ఔట్ సోర్సింగ్ ద్వారా 9 మంది స్త్రీలు, 19 మంది పురుషులు మొత్తం 28 మంది సిబ బ్బంది నియామకమునకు అర్హతగలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెంట్ మిషన్ జిల్లా సెక్రెటరీ శాంతిశ్రీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎటువంటి విద్యా అర్హతలు అవసరం లేదని, వయస్సు 21 సంవత్సరం నుండి 45 సంవత్సరాల లోపు కలిగి ఉండాలని అనుభవం అవసరం లేదని, శారీరకంగా సామర్ధ్యం కలిగి ఉండాలన్నారు. నెలకు రూ.15600 పారితోషికం చెల్లించబడుతుందన్నారు. పందుల పెంపకందారులు పెంపకం చేయడంలేదని మున్సిపాలిటి నుండి దృవీకరణ పత్రం సమర్పించిన వారికి ప్రాదాన్యత ఇవ్వబడుతుందన్నారు. ఈ నెల 23వ తేది సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలన్నారు.

## భవాణి రామలింగేశ్వరస్వామి ఆలయంలో సామూహిక వ్రతాలు

భువనగిరి టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త :



పట్టణంలోని రెడ్డివాడలో గల భవాణి రామలింగేశ్వరస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి బొమ్మెపల్లి శ్రీనివాసశర్మ ఆద్వర్యంలో నిర్వహించగా పెద్దఎత్తున భక్తులు పాల్గొని వ్రత సంఖల్పం నిర్వ హించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు కందికొండ సహదేవ్, సతీష్, దూసరి చంద్రశేఖర్ గౌడ్, దయాకర్, తాడెం రాజశేఖర్, శివ, చంటి, రఘు, రమేష్, సురేష్, విజయేందర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జీనియస్ హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు

భువనగిరి టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త :



పట్టణం లోని జీనియస్ హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఇందులో భాగంగా విద్యా ర్థులు చేసిన సంస్కృతి కార్యక్రమాలు, విచిత్ర వేశాధరణలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సి పల్ సత్యనారాయణ మాట్లా డుతూ తొలి ప్రధాని చాచా నెహ్రు చేసిన సేవలు, ఎన్నో త్యాగాలు గుర్తుగా బాలల దినోత్సవం నిర్వహించబడుతుందన్నారు. అనంతరం విజే తలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విజేతలకు చైర్మన్ పడాల శ్రీనివాస్, కరస్పాండెంట్ బొజ్జ సూర్యనారాయణరెడ్డి, డైరెక్టర్ శ్రీధర్‌లు అభినందించారు.

## మాంటెస్సోరీలో ఫ్రూట్స్‌డే వేడుకలు

భువనగిరి టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త :




పట్టణంలోని రాంనగర్‌లో గల మాంటెస్సోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఫ్రూట్స్‌డే కార్యక్రమం ప్రిన్సిపాల్ పావణి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పండ్ల రూపంలో తయారుచేసిన బొమ్మలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పావణి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కొరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అలాగే బాలల దినోత్సవాన్ని పురస్కరించుని విద్యార్థులు తమ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాల శ్రమను గుర్తుచేస్తూ గిఫ్టులు అందజేశారు.

## ఉపాధి కల్పన కార్యాలయంలో రెన్యువల్ అవసరంలేదు

భువనగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త :

జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో పేరు నమోదు చేసుకున్న అభ్యర్థులు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి కార్డు రెన్యువల్ చేసుకోవాల్సి ఉండేదని ఇకపై అలాంటి అవసరం లేదని జిల్లా ఉపాధి కల్పన అధికారి పి.సాహితి పేర్కొన్నారు. ఇక నుండి ఒక్కసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే అభ్యర్థికి 54 సంవత్సరాలు లేదా ప్రభుత్వ ఉద్యోగం వచ్చే వరకు ఎంప్లాయిమెంట్ కార్డు చెల్లుబాటు అవుతుందన్నారు. ప్రయివేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించడానికి ఉపాధి శాఖ ఆద్వర్యంలో ప్రతీ నెల జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని మెకానిక్ కార్డు కలిగిన అభ్యర్థులు ప్రాదాన్యత లబిస్తుందన్నారు.

## సదర్ ఖాజిని సన్మానించిన ముస్లిం జెఏసి



భువనగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా సదర్ ఖాజిగా వక్ఫ్ బోర్డు ద్వారా ఎన్నికైన మహ్మద్ రిషాద్ పాజిల్ సిద్దిక్‌ని భువనగిరి ముస్లిం జెఏసి నాయకులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సనా ్మనించారు. ఈ సందర్భంగా ముస్లిం జెఏసి నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల పెళ్లిళ్ల విషయంలో ఫీజు మినహాయింపు ఇచ్చి తగిన న్యాయం చేయాలని ఖాజిని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జేఏసి నాయకులు ఎండి.అతహార్, ముజీబ్, ఇంతియాజ్, స్వరాజ్యం, ఇస్తియాక్, అమీరుద్దిన్, నదీమ్, వసీం తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గేమ్స్ కిట్లు అందజేత

తిరుమలగిరి నవంబర్ 14 ప్రభాతవార్త



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాల్టీ కేం ద్రంలోని బిసికాలనీ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా గేమ్స్ కిట్లను సోమవారం అందజేశారు. దాత జలగం రామచంద్రం గౌడ్ అందించిన గేమ్స్ కిట్లను, చాక్లెట్‌లు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రామచంద్రంగౌడ్, ప్రధాన కార్యదర్శి అయిత శ్రీను, కోశాధికారి సురేష్‌కుమార్, లయన్స్ సభ్యులు బాస్కర్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, సోమేష్, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శివలింగమునకు రుద్రాభిషేకములు

మేళ్లచెరువు నవంబర్ 14 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామివారి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, దీప ప్రార్ధనలు, ఆకాశ దీపోత్సవములు, అన్నప్రసాద వితరణ, భజనలు, గుడి సేవలు అత్యంత వైభవంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాలలో, అన్ని దేవాలయాలలో కార్తీ క ఆకాశ దీపోత్సములు, దీప ప్రార్ధనలు, విశేష అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణఅధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూరి ్తశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భాను కిరణ్‌శర్మ, నరగిరినాధుని లక్ష్మినర్సింహాచార్యులు, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నర్సింహారెడ్డి, కొండారెడ్డి, ఆలయాల ధర్మకర్తలు, ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్మశానవాటికను కబ్జాకాకుండా కాపాడాలి

భువనగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త :



భాహర్‌పేట్‌లో ఉన్న దళితుల స్మశానవాటిక కబ్జాకు గురవుతుందని కాపాడాలని బాహర్‌పేట దళితుల ఆద్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఈరపాక నర్సింహ మాట్లాడుతూ సుమారు 2 ఎకరాల 3 గుంటలు ప్రభుత్వ రికార్డుల్లో ఉన్నప్పటికీ కాలక్రమేనా ఆక్రమణకు గురవుతూ ఒక్క ఎకరానికి వచ్చిందని ఉన్న ఎకరం స్థలంలో కూడా కరకాల బొందయ్య అనే వ్యక్తి రాళ్లను తొలగించి మట్టి శుభ్రం చేసుకుంటూ చిన్న చిన్న నిర్మాణాలు చేపడుతునా ్నరని అన్నారు. గతంలో ఎంఆర్ఓ పోలీసులకు వినతిపత్రం ఇచ్చినా చర్యలు తీసుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు కంచనపల్లి నర్సింగ్‌రావు, బహర్‌పేట కాలనీవాసులు దండు పద్మారావు, ఆడెపు యాదగిరి, దండు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కోటి ఆరవై లక్షల ఆదాయం

**నార్కట్‌పల్లి(నల్లగొండ), నవంబర్ 14 (ప్రభాతవార్త)**

నార్కట్‌పల్లి మండలం యల్లారెడ్డిగూడెం గ్రామపరిధిలో ఉన్న రాజీవ్ స్వగృహ శ్రీవలిల టౌన్‌షిప్‌లో ఉన్న ఓపెన్ ప్లాట్లు మరియు పాక్షిక నిర్మిత గృహాల ప్రత్యక్ష వేలం ద్వారా ప్రభుత్వానికి సుమారు కోటి అరవై లక్షల ఆదాయం సమకూరుతుదని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్‌లో ఏర్పాటు చేసిన మూడవ విడత ప్రత్యక్ష వేలంలో ఆమె పాల్గొని మాట్లాడారు.గతంలో 7 వేల రూపాయలు ఉన్న ఆఫ్‌సెట్ ధరను 6 వేల రూపాయలకు తగ్గించడం వల్ల మంచి స్పందన వస్తుందని.యం.జి యునివర్సిటీకి చేరువలో అద్దంకి జాతీయ రహదారిపై ఉన్న ఈ ప్లాట్లు ఎటువంటి సమస్యలు లేకుండా ప్రభుత్వ హామీ పై అందించబడేవి కాబట్టి అందరూ వీటిని సద్వినియోగ పరుచుకోవాలని, ఈ వేలం పాట ఈ నెల 17 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.మరిన్ని వివరాలకు కోఆర్డినేటర్



9154339209 పై సంప్రదించాలని కోరారు.జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆమె ప్రత్యక్ష వేలం విషయాన్ని అందరికీ ప్రచారం అయ్యేలా చూడాలని సూచించారు.ప్రజలు వేలంలో పాల్గొని ఎటువంటి చిక్కులు లేని ప్లాట్లు వేలం ద్వారా కొనుగోలు చేయవచ్చని ఆమె తెలిపారు.

# ఘనంగా పలు పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు

**చింతపల్లి నవంబర్ 14 (ప్రభాతవార్త)**

చింతపల్లి మండలంలోని నవంబర్ 14 సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు వివిధ సాంస్కృతిక, వక్తృత్వ, వ్యాసరచన, ఆటపాటలతో కార్యక్రమాలను బాల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు విద్యార్థులు సాంస్కృతిక కార్య క్రమాలు, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో వివిధ వేషధారణలతో విద్యార్థులు ఎంతగానో మావరులను ఆకట్టుకున్నారు. కుర్మేడ్‌లోని సెయింట్ మేరీ పాఠశాల, చింతపల్లిలోని మాతృశ్రీ విద్యాలయం, మాల్ విటినగర్‌లోని రాంబో స్కూల్‌తోపాటు మోడల్ పాఠశాల, కస్తూరి బా పాఠశాల, జూనియర్ కళాశాలలో కూడా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులు ఆకట్టుకున్నారు. చింతపల్లి మండలకేంద్రంలోని ఆల్కా జయంత్‌రెడ్డి జూనియర్ కళాశాలలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కస్తూరిబా పాఠశాలలో నాటిక ప్రదర్శన, మోడల్ పాఠశాలలో వ్యాస రచన, స్పీచ్ డిబేట్‌లు నిర్వహించారు. వీటితో పాటు పలు జడ్‌పిహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు



పాల్గొన్నారు. వివిధ కార్యక్రమాలను నిర్వహించిన బాలల దినోత్సవం సందర్భంగా ఆయా పాఠశాలల విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కుర్మేడ్ సెయింట్ మేరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి.జహంగీర్, వై.సత్యనారాయణ, మాతృశ్రీ పాఠశాలలో అంజన్‌గౌడ్, మోడల్ పాఠశాలలో రైస్ ఉన్నీసాబేగం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ భానునాయక్, రాంబో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మాల్ వెంకటేశ్వరనగర్ జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గడియగౌరారం జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య, తీదేడు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వై. శరత్‌యామిని, చింతపల్లి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కుర్మేడ్‌జడ్‌పి ప్రదానోపాధ్యాయురాలు ఆడపాల వాణి, వీరితోపాటు పలు గ్రామాల ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు ఈ కార్యక్రమాలలో సర్పంచులు, ఎంపిటిసిలు, ఎస్‌ఎంసి చైర్మన్లు

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి నవంబర్ 14 (ప్రభాతవార్త)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని స్వామివారికి నిత్య కళ్యాణం శుక్రవారం కన్నులపండువగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. అనంతరంస్వామివారి నిత్య కళ్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు



చెనూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు కృష్ణమాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం

**మఠంపల్లి నవంబర్ 14 (ప్రభాతవార్త)**

బాలల దినోత్సవం సందర్భంగా మండలంలోని పెదవీడు గ్రామ పంచాయితీ ఆవరణలో ఖమ్మం తలసేమియాఆస్పత్రి వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని సర్పంచ్ బిబి కుతుబ్, ఎంపిటిసి కుందూరు వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం రక్తదానం చేయడం ద్వారా ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు చిలక సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు



చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 50 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నేటి కార్యక్రమానికి 13 పిర్యాదులు

**అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలి - ఎస్పీ**

సూర్యాపేట, ప్రభాతవార్త: ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ తెలిపినారు. నేటి కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 13 ఫిర్యాదులు వచ్చాయని ప్రతి ఫిర్యాదుదారితో మాట్లాడి సమస్యల తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినారు. ప్రజలు చిన్న చిన్న సమస్యలను పెద్దవిగా చేసుకొని ఇబ్బందులు పడవద్దని ఒకరికి ఒకరు పరస్పరం సామరస్యంగా పరిష్కరించుకోవాలని, భౌతిక దాడులు చేసుకోవద్దని ఎస్పీ గారు కోరినారు. రోడ్డు నిభందనలు పాటించాలని, ప్రమాదకరమైన ప్రయాణం చేయవద్దు అని ఎస్పీ విజ్ఞప్తి



చేసినారు. ప్రయాణ సమయంలో వాహనదారులు అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వాహానాలను నడపడం వల్ల ప్రమాదాలకు గురై మరణాలు సంభవిస్తున్నాయని ఎస్పీ తెలిపారు, కోరినారు.

# డిసిపిఎస్ రద్దుకై సంతకాల సేకరణ

**మునుగోడు, నవంబర్ 14 (ప్రభాతవార్త)**

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని పులిపలుపుల ప్రాథమికోన్నత పాఠశాలలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ మాట్లాడుతూ ఎస్‌టిఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని కోరుతూ రాష్ట్రపతికి మెమోరాండం సమర్పించనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి సంతకాల సేకరణ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్లూరు స్వామి, బోయపల్లి రవీందర్, ఉష, లలిత పాల్గొన్నారు.

# బాలసదనంలో బాలల దినోత్సవ వేడుకలు

**నార్కట్‌పల్లి(నల్లగొండ) , నవంబర్ 14 (ప్రభాతవార్త)**

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా శిశు వికలాంగ మరియు వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసదనం మరియు శిశు గృహ నందు బాలికలకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు జిల్లా సంక్షేమ అధికారి సి.సుభద్ర.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలసదనం నందు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని, చదువు పూర్తి చేసిన అనంతరం స్థిరపడాలని కోరారు.పై చదువులకు ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా ప్రవేశం కల్పించేందుకు అందిస్తున్న ,అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేకంగా అందిస్తున్న పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్మన్ సి.హెచ్ కృష్ణ, బాలల పరిరక్షణ అధికారి కె.గణేష్, చైల్డ్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ రేవతి, సభ్యులు సిబ్బంది వెంకన్న, విద్య, రేవతి, రమణి, అంజలి, నరసింహ్మారావు,మహేష్, యెల్లేశ్వర్, డిసిపియు, బాలసదనం శిశుగృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యారంగంలో రాణించాలి

**గరిడేపల్లి నవంబర్ 14 (ప్రభాతవార్త)**



విద్యార్థులు చదువులో రాణించి మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని మండలంలోని లక్ష్మీపురం గ్రామసర్పంచ్ కుసుమ వెంకటమ్మ శ్రీనివాసరెడ్డి కోరారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రంలో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలల్లో విద్యనభ్యసించి అనేక రంగాల్లో రాణించి తమ ప్రతిభా పాటవాలను చాటిచెప్పిన ఎంతో మందివిద్యార్థులను ఆదర్శంగా తీసుకొని చదువులో రాణించాలన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులందరికీ గిఫ్ట్ బాక్స్‌లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# వీరమళ్ల నర్సింహగౌడ్ మృతి బాధాకరం

**చింతపల్లి నవంబర్ 14 (ప్రభాతవార్త)**



తీదేడు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త వీరమళ్ల నర్సింహగౌడ్ మృతి బాధాకరమని టిఆర్ఎస్ గ్రామశాఖఅధ్యక్షుడు సొనగంటి గోవర్ధనాచారి, మర్రు రామారావు అన్నారు. సోమవారం వీరమళ్ల నర్సింహ మృతి చెందటంతో టిఆర్ఎస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాటిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గోవర్ధనాచారి మాట్లాడుతూ పార్టీ కోసం శ్రమించిన వ్యక్తి నర్సింహ మనందరి మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని పేర్కొన్నారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో టిఆర్ఎస్ నాయకులు శేఖర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, పాండయ్య, వీరమళ్ల వెంకటయ్య, శ్రీను, రాములు, గంటల ఆంజనేయులు, రాకేష్, వెంకటయ్య తదితరులున్నారు.

## సాయి మందిరంలో దీపోత్సవం

*నడిగూడెం, నవంబర్ 14 (ప్రభాతవార్త)*

కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో సోమవారం రాత్రి దీపోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రమిదల్లో నూనె వేసి భక్తులు దీపాలను వెలిగించారు. కార్తీక మాసంలో దీపం వెలిగిస్తే పుణ్య ఫలితాలు లభించనున్నందున భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి దీపోత్సవంలో పాల్గొన్నారు. స్వామి వారికి నూనెను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ దీపాలు వెలిగించడంలో ఉన్న విశిష్టతను తెలియజేశారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు దీపోత్సవాన్ని కన్నులవిందుగా తిలకించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.



## సాయి మందిరానికి రూ. 50 వేలు విరాళం

*నడిగూడెం, నవంబర్ 14 (ప్రభాతవార్త)*

స్థానిక శ్రీ షిర్డిసాయిబాబా మందిరానికి మండలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన కొల్లు ఆదినారాయణ విజయలక్ష్మి దంపతులు రూ. 50,116 సోమవారం విరాళంగా అందజేసినట్లు ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ, షిర్డి సాయి సేవా సమితి ట్రస్టు అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు తెలిపారు. ఆలయంలో భోజనశాల నిర్మాణానికి విరాళాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. దాతల సహకారంతోనే ఆలయం దినదినాభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు.



## జనగణమన కమిటీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం

*నార్కట్‌పల్లి, నవంబర్ 14 (ప్రభాతవార్త)*

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నార్కట్‌పల్లిలో నిత్య జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జనగణమన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బాలల దినోత్సవం సందర్భంగా మండలంలోని లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో దేశ తొలి ప్రధాని చాచా నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవంగా ఎందుకు జరుపుకుంటారో వివరించి విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. భీమా మొబైల్స్ సౌజన్యంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్రా శేఖర్ రెడ్డి, కమిటీ అధ్యక్షుడు సాదత్ అలీ, కార్యవర్గ సభ్యులు సోమ వెంకట్ రెడ్డి, సిరిశెట్టి సంతోష్, రాధారపు రమేష్, సభ్యులు నాగమల్లాచారి, గర్దాస్ వెంకటేశ్వర్లు, దాత కార్తీక్, పాఠశాల ఉపాధ్యాయులు భాను, అనిత, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేద్దాం

*నార్కట్‌పల్లి, (పానగల్) నవంబర్ 14 (ప్రభాతవార్త)*

నేటి బాలలే రేపటి పౌరులని మన దేశ మొదటి ప్రధాన మంత్రి చాచా నెహ్రూ అన్న నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుంటూ బాలల హక్కులను కాపాడే బాధ్యత మన అందరిదీ అని వాటి పరిరక్షణకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని ఇది మన బాధ్యత అని జిల్లా సంక్షేమ అధికారి సి.సుభద్ర అన్నారు. సోమవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా శిశు వికలాంగ మరియు వయో వృద్ధుల శాఖ నల్లగొండ ఆధ్వర్యంలో జిల్లా బాలల



హక్కుల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో పానగల్ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాల బాలికలు ఇంట్లో గాని బయట గాని ఏదైనా సమస్యలను ఎదుర్కొంటే వెంటనే 1098 టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారాన్ని అందించాలని, మంచి చదువూ , క్రమ శిక్షణ కలిగి ఉండడంతో పాటు పౌష్టికాహార్ని తీసుకోవాలని సూచించారు. బాల్యవివాహాలు, బాలలపై వేధింపులు, బాలికల అక్రమ రవాణాలను అరికట్టే బాధ్యత అందరిదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద బాల బాలికల విద్య కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలలు , హాస్టళ్ళ మరియు వసతులను ఉపయోగించుకుని గురువులను గౌరవిస్తూ తమ సమస్యలను వారికి తెలిపి పరిష్కరించుకోవాలని సూచించారు. బాలల హక్కులు నేటికీ హరించబడటం శోచనీయమని, ప్రభుత్వం ఆడపిల్లలకోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. బాల్యవివాహ నిర్మూలనా సంబంధిత గోడపత్రికను ఆవిష్కరించారు. కార్య క్రమంలో పాఠశాల బాల బాలికలు చేసిన నృత్య ప్రదర్శనలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. తక్కువ సమయంతోనే విద్యార్థులను కార్యక్రమాలకు అనుగుణంగా సాంస్కృతిక కార్యక్రమాలకు సిద్ధం చేయడంపట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చైర్మన్ సి.హెచ్.కృష్ణ, విజలక్ష్మీ, బాలల సంక్షేమ సమితి సభ్యులు వెంకన్న, జెజెబి మోహన్ రావు, లలిత, స్థానిక కౌన్సిలర్ యాదగిరి, ఎస్‌ఎమ్‌సి ఇంతియాజ్ అలీ, బిఆర్‌బి కోఆర్డినేటర్ హరిత, బాలల పరిరక్షణ అధికారి కె.గణేశ్, సిబ్బంది విద్య, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ బాలకిషన్, సిబ్బంది , పాఠశాల ప్రధానాధ్యాపకులు కె.పరశురాములు, ఆయా శాఖ సిబ్బంది యాదయ్య, రేవతి, ఎన్.రమణి, అంజలి, రాము, నరసింహ్మ రావు, మహేష్, యల్లేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సన్‌షైన్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

*చండూరు రూరల్, నవంబర్ 14 (ప్రభాతవార్త)*

స్థానిక సన్‌షైన్ పాఠశాలలో సోమవారం జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో పాటు ఫ్యాన్సీ డ్రెస్ షో నిర్వహించారు. ఇట్టి వేషధారణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్నతనం నుండే జాతీయ భావం పెంపొందించాలని, సేవాగుణాన్ని అలవర్చుకుని మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని విద్యార్థులను ఆశీర్వదించారు. అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులను ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా, ప్రిన్సిపాల్ రవికాంత్, వెంకటేశం, లతీఫ్‌పాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలలతో సరదాగా

*నార్కట్‌పల్లి, నవంబర్ 14 (ప్రభాతవార్త)*

బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులతో ఆటపాటలలో పాల్గొని వారికి ఉత్సాహాన్ని కలిగించారు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య లింగయ్య కుమారుడు చిరుమిర్త మనోజ్. మనోజ్ తమ ఇంటి ఆవరణలో చిన్నారులతో సరదాగా గడిపి వారికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి అనంతరం వారికి మిఠాయిలు పంపిణీ చేశారు.

## సన్‌షైన్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

*చండూరు రూరల్, నవంబర్ 14 (ప్రభాతవార్త)*

స్థానిక సన్‌షైన్ పాఠశాలలో సోమవారం జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో పాటు ఫ్యాన్సీ డ్రెస్ షో నిర్వహించారు. ఇట్టి వేషధారణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్నతనం నుండే జాతీయ భావం పెంపొందించాలని, సేవాగుణాన్ని అలవర్చుకుని మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని విద్యార్థులను ఆశీర్వదించారు. అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులను ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా, ప్రిన్సిపాల్ రవికాంత్, వెంకటేశం, లతీఫ్‌పాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలు

*శాలిగౌరారం, నవంబర్ 14 (ప్రభాతవార్త)*




ప్రపంచ మధుమేహాన్ని పురస్కరించుకుని శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలిశెట్టిగూడెంలో ప్రజలకు సోమవారం ఉచితంగా షుగర్, బిపి పరీక్షలు చేశారు. మధుమేహ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. అన్ని గ్రామాల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా షుగర్, బిపి పరీక్షలు నిర్వహిస్తామని క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుడిగె శ్రీనివాసులు, దునక వెంకన్న, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుజలాల్ శేఖర్‌బాబు, బచ్చు ఆంజనేయులు, ఆకవరం అశోక్‌చారి, దామెర్ల శ్రీనివాస్, చిరబోయిన శ్రీనివాస్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఇటుకలపహాడ్‌ను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌లు



*శాలిగౌరారం, నవంబర్ 14 (ప్రభాతవార్త)*

గ్రామాల్లో అమలవుతున్న పథకాల పనితీరు, జీవన ప్రమాణాలు తెలుసుకోవడానికి సోమవారం మండలంలోని ఇటుకలపహాడ్ గ్రామంలో ట్రైనీ ఐఏఎస్‌లు రాహుల్‌స్వామి, నితేష్, భద్రేచా, లలిత సాతియా, సుధీర్‌సింగ్‌లు సందర్శించారు. వీరి వెంట సర్పంచ్ అల్లి సైదులు, ఉపసర్పంచ్ సునీత, రామచంద్రం, ఎంపిడివో రేఖల లక్ష్మయ్య, ఎస్ఐ సతీష్, ఎంపిఓ సుధాకర్, కార్యదర్శి రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌జి కళాశాల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలు విడుదల

*నల్లగొండ టౌన్, నవంబర్ 14 (ప్రభాతవార్త)*

నాగార్జున ప్రభుత్వ కళాశాల రెండవ సెమిస్టర్, నాలుగవ రెగ్యులర్ 1,2,3 బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను సోమవారం డాక్టర్ మిర్యాల రమేష్, పరీక్షల నియంత్రణ అధికారి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరీష్‌కుమార్, ఎన్‌జి కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి నాగరాజు, సహాయ పరీక్షల నియంత్రణ అధికారులు చంద్రశేఖర్, దీపిక, వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్ మునీర్, శ్రీనివాస్, అకడమిక్ కోఆర్డినేటర్స్ శ్రీనివాసులు, డాక్టర్ లక్ష్మణ్‌గౌడ్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పాలనలో ప్రభుత్వ బడుల్లో విప్లవాత్మక మార్పులు

*కోదాడ రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త*

ప్రభుత్వ బడుల్లో మౌళిక సదుపాయాలకు ప్రభుత్వం లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం పాఠశాలలో రూ. 2.46 కోట్లతో చేపడుతున్న మన బస్తీ - మన బడి కార్యక్రమానికి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకవర్గాల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలు పోయాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ విద్యారంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి పేద, మద్యతరగతి వర్గాల పిల్లలకు ఉచితంగా కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు. మన బస్తీ - మన బడి పథకంతో ఈ ఏడాది నుండి ఇంగ్లీష్ మీడియం విద్యతో పాటు మౌళిక సదుపాయాలు, అదనపు తరగతి గదులు, మంచి నీటి సౌకర్యం, విద్యుత్ మూత్రశాలలు, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, డైనింగ్ హాల్స్, ప్రహారీ గోడలు, డిజిటల్ క్లాస్ రూమ్‌ల ఏర్పాటు కోసం లక్షల బడ్జెట్‌ను పాఠశాల విద్యా కమిటీ ఖాతాల్లో జమ చేసిందన్నారు. గ్రామస్తులు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యతో పాటు సన్న బియ్యంతో మద్యాహ్న భోజనం, వారానికి మూడు కోడిగ్రుడ్లు, ఉచితంగా పుస్తకాలు, దుస్తులు అందజేస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల



సంక్షేమంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఎంఈవో సలీం షరీఫ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, కౌన్సిలర్లు కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్, కందుల చంద్రశేఖర్, కోట మధుసూదన్, కైలా స్వామి, అపర్ణ వెంకట్, ఫాతిమా ఖాజా, వంటిపులి రమా శ్రీనివాస్, మైసా రమేష్, చందర్‌రావు, మేదర లలిత, గుండెల సూర్యనారాయణ, బెజవాడ శిరీష శ్రవణ్, సాధిక్, అనంతారపు బ్రహ్మం, రమాదేవి నిరంజన్‌రెడ్డి, చందు నాగేశ్వరరావు, దేవమణి ప్రకాష్‌బాబు, రాయపూడి వెంకటనారాయణ, సైదానాయక్, గంధం పాండు, పందిరి సత్యనారాయణ, బత్తుల ఉపేందర్, గంధం రాము, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, వంశీ, మున్సిపల్ అధికారులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు

## కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

*అనంతగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త*

కెజిబివి ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పొనుగోటి కోటయ్య అన్నారు. మహిళా ఉపాధ్యాయులకు 27 రోజుల సాధారణ సెలవు మంజూరు చేయాలన్నారు. ఉపాధ్యాయులను రాత్రి విధుల నుండి తొలగించి మ్యాట్రిన్లను నియమించాలన్నారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలన్నారు. కెజిబివి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై టిపిటిఎఫ్ మూడు దశలుగా పోరాటం చేస్తుందన్నారు. ఈ నెల 15, 16 తేదీలలో కెజిబివి పాఠశాలల ముందు, 26న కలెక్టరేట్ ముందు ధర్నా, డిసెంబర్ 3న డైరెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కెజిబివి ఉపాధ్యాయులంతా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

*కోదాడ రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త*

పురపాలక సంఘ పరిధిలోని తమ్మర, లక్ష్మీపురం గ్రామాల్లో నివసించే ప్రజలు, అటుగా కోదాడ - ఖమ్మం రహదారిపై ప్రయాణించే వాహనదారులు, అక్కడ ఉన్నటువంటి రైస్‌మిల్లుల ద్వారా వెలువడే కాలుష్యం, బూడిద వలన పడుతున్న ఇబ్బందులను గురించి స్థానిక ప్రజలు సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ్మర, లక్ష్మీపురం గ్రామాల ప్రజల ఇబ్బందులను దృష్టిని పెట్టుకుని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరం పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడటానికి కృషి చేస్తానని



ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చట్టు వీరస్వామి, హేమ, భూలక్ష్మి, కృష్ణ, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండగా ఎఐటియుసి జెండా

*కోదాడ టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త*

ఎఐటియుసి కార్మికుల పక్షాన అండగా నిలబడుతుందని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన ఎటిఐయుసి మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో శ్రమ దోపిడి జరుగుతుందని, శ్రమదోపిడిని అరికట్టాల్సిన భాద్యత ప్రభుత్వాలపై లేదా అని ఆయన ప్రశ్నించారు. స్వాతంత్ర్యానికి పూర్వమే సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను నేడు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రద్దు చేసేందుకు ప్రయత్నిస్తుందని, కేంద్రంలోని బిజెపికి వ్యతిరేకంగా కార్మికులంతా సమరశీల పోరాటాలకు సిద్దం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెకల 19న నడిగూడెం మండల కేంద్రంలో ఎఐటియుసి జిల్లా రెండవ మహాసభలు నిర్వహిస్తున్నందున కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రేవూరి వెంకటాచారి, ఎస్‌కె లతీఫ్, పోతురాజు సత్యనారాయణ, జివి రాజు, జానీ, కర్ల కాంతారావు, తిరపయ్య, ఉప్పల శ్రీనివాస్‌కుమార్, రాఘవులు, కోటేశ్వరరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## గామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సహకార సంఘాలు కీలకం

*కోదాడ రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త*

వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్దిలో సహకార సంఘాల పాత్ర కీలకమని కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావు అన్నారు. సోమవారం పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయంలో జాతీయ సహకార సంఘాల వారోత్సవాలను పురస్కరించుకుని సహకార పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సహకార సంఘాలు కృషి చేస్తున్నాయన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సహకార సంఘాల ద్వారా రైతులకు అన్ని రకాల సహకారాలు అందిస్తున్నామన్నారు. రైతులు సహకార సంఘాల బలోపేతంలో భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వం ద్వారా సహకార సంఘాలు రైతులకు అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఆర్ధికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుడిగం నరేష్, సీఈవో మందా వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు కమతం వెంకటయ్య, ఒరుగంటి శ్రీనివాసరెడ్డి, సోమపంగు పార్వతి, గుజ్జబాబు, చంద్రమౌళి, గోబ్రా, పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అండగా తెలంగాణ రాష్ట్ర నప్రభుత్వం: ఎంసీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 14:*



రైతులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సోఎమవారం అనుముల మండలం వీర్లగడ్డతండా, చింతగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడోద్దన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు రైతులకు అన్ని మౌలిక వసతులను కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ సుమతిపురుషోత్తం, మలిగిరెడ్డి లింగారెడ్డి, రావులచినబిక్షం, అవుల ఎల్లమ్మ, సంధ్యరామునాయక్, కూరాకుల లింగమ్మ, వ్యవసాయాధికారి సంతోషి, ఎంపీడీవో లక్ష్మి, మనాది శేఖర్, కటికం శ్రీనివాస్‌రెడ్డి, షేక్ మున్నా, మనాది పురుషోత్తం, పసుల ప్రసాద్, అబ్దుల్ హాలీం, అంజాద్‌ఖాన్, మక్బూల్, కూరాకుల రామయ్య, రాజుయాదవ్, ఏపీఎం కళావతి, అధికారులు అభిలాష్, విజయ్‌కుమార్, జాన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ప్రభుత్వం బాసట: ఎమ్మెల్సీ

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 14:*



వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు సీఎంఆర్‌ఎఫ్ బాసటగా నిలుస్తుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం అనుముల మండలం వీర్లగడ్డతండా గ్రామ పంచాయతీ పరిధిలోని పుల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కె.సోమిరెడ్డికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన 30వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా పేదలు అరోగ్య సమస్యలతో ఇబ్బంది పడితే తనను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలోజెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ సుమతిపురుషోత్తం, మలిగిరెడ్డి లింగారెడ్డి, రావుల చినబిక్షంయాదవ్, సపావట్ సంధ్యరామునాయక్, మనాది శేఖర్, నెమలి కృష్ణారెడ్డి,మనాది పురుషోత్తం, పసుల ప్రసాద్, అబ్దుల్ హాలీం, అంజాద్‌ఖాన్, మక్బూల్, రమావత్ భీమానాయక్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*అనంతగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త*



మండల పరిధిలోని గోండ్రియాల ప్రాథమిక పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవం సందర్బంగా విద్యార్థులకు స్వపరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించాలన్నారు. ఇటువంటి సహ పాఠ్య కార్యక్రమాలతో విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హమీద్, మల్లిఖార్జున్, ఆర్. శ్రీనివాసరావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి

*కోదాడ రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త*

గ్రంధాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని హైద్రాబాద్ డిఎస్పీ అమరగాని కృష్ణయ్య పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో బాలల దినోత్సవం, జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంధాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ధికి ఆర్థికంగా, గ్రంధాలు, వార, మాస, దినపత్రికలు, ఫర్నిచర్ అన్ని రకాలుగా సహకరించిన దాతలకు అభినందన, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రంధాలయాలు భారత స్వాతంత్ర్య పోరాటంలో, మానవ మానసిక, వైజ్ఞానిక వికాసానికి, విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించడానికి ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు బాగా ఉపయోగపడతాయన్నారు. గ్రంధాలయానికి అమరగాని ఫౌండేషన్ ద్వారా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు.



అనంతరం పాటల పోటీలు, నృత్య, వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొట్టా విజయ్ కిరణ్, గ్రంధాలయ అధ్యక్షుడు వట్టికూటి వెంకటేశ్వర్లు, బత్తుల కోటయ్య, బొర్రా చంద్రమౌళి, వట్టి సీతారామయ్య, కామిశెట్టి నర్సింహారావు, పిడమర్తి రమేష్‌బాబు, వట్టికూటి గురవయ్య, కుంటిగొర్ల నాగభూషణం, జాబిశెట్టి శ్రీను, పోశం పూర్ణయ్య, పాపిశెట్టి సత్యం, ఇర్ల నారపరెడ్డి, కత్తి వెంకటేశ్వరరావు, ఈర్ల గోపిరెడ్డి, పోశం ఏడుకొండలు, జాబిశెట్టి నాగప్రసాద్, నారపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు నల్లపాటి ఫౌండేషన్ రూ. 3 లక్షలు ఆర్థిక సహాయం

*మునగాల, నవంబర్ 14 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఐదుగురు కుటుంబాలకు, గాయపడిన కుటుంబాల వారందరికీ నల్లపాటి ఫౌండేషన్ ద్వారా రూ. 3 లక్షల ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు నల్లపాటి ఫౌండేషన్ చైర్మన్, జడ్పీటీసి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అనుకోకుండా ప్రమాదవశాత్తు జరిగినటువంటి ఈ దుర్ఘటనలో నిత్యం కూలీ పనులు చేసుకుంటూ బ్రతుకు వెళ్లదీస్తున్న పలు పేద కుటుంబాలకు చెందిన వారు మృతి చెందడం, గాయపడడం భాదాకరమన్నారు. వారికి ఈ సందర్భంగా తమ కుటుంబం తరపున సంతాపాన్ని తెలియజేస్తూ మానవతా దృక్పథంతో వారి కుటుంబాలకు సహాయపడాలనే దృఢ సంకల్పంతో ఈ ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. త్వరలో ఈ రూ. 3 లక్షలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని వారు తెలిపారు. జరిగిన సంఘటన చాలా భాదాకరమన్నారు. భవిష్యత్‌లో ఏ కుటుంబానికి ఇలాంటి ఆపద కలగవద్దని తాము మనస్పూర్తిగా కోరుకుంటున్నామని, ఈ సంఘటన మమ్మల్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలందరూ కూడా సంయమనం పాటించి ఘటనలో మరణించిన, గాయపడిన వారి కుటుంబాలకు మనోధైర్యాన్నిచ్చి అండగా నిలవాలని, జరిగిన సంఘటనపై రాజకీయపరమైన అంశాలను వెతికి రాద్దాంతం చేసే కన్నా వారికి ఆపద సమయంలో అండగా నిలబడాల్సిన సందర్భం ప్రస్తుతం ఉందన్నారు.

## ఫైన్‌లతో చేతులు దులుపుకుంటున్న పోలీసులు

### పరిరక్షణలో ఆమడ దూరం

*మునగాల, నవంబర్ 14 ప్రభాతవార్త*

ప్రమాదాలు జరిగిన కొద్ది సమయం దానిపై ముమ్మరంగా దృష్టిసారించి ఫైన్‌లు విధించి చేతులు దులుపుకుంటున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంటుంది. 65వ నెంబర్ జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం పూర్తిగా పోలీసుల వైఫల్యంతోనే జరిగిందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫైన్‌లు విధించడంలో ఉన్న శ్రద్ధ ప్రజా పరిరక్షణలో ఆమడ దూరం పాటిస్తున్నట్లు తాజా సంఘటనే నిదర్శనమన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా సర్వీస్ అసంపూర్తిగా ఉండడంతో పలు ప్రమాదాలు చోటుచేసుకున్న విషయం విదితమే. దీంతో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ సంఘటనకు కారణమైన సర్వీస్ రోడ్డును వేయించడంలో పరిరక్షణలో జాగ్రత్తలు తీసుకోవడం లేదన్నారు. దీనికి తోడు సర్వీస్ రోడ్డు లేకపోతే ఫైన్‌లు గట్టిగా విధించవచ్చుని, నిత్యం రాంగ్ రూట్‌లో వస్తున్న వాహనాలపై ఫైన్‌లు విధిస్తున్నారు. ఇదిలా ఉంటే అయ్యప్ప దేవాలయం వద్ద భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయ ం తెలిసిన పోలీసులు ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ఉన్నంత సేపు బందోబస్తు చేపట్టిన పోలీసులు ఆలయ కమిటీ సమాచారం అందించలేదన్న ఒకే ఒక్క సాకుతో కనీసం హోంగార్డులను కూడా విధి నిర్వహణకు పంపించకపోవడమే ఈ ప్రమాదానికి కారణమైనట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పోలీస్ శాఖ అధికారులు విధి నిర్వహణలో భాద్యతాయుతంగా పనిచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## జిల్లా మహాసభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

*నడిగూడెం, నవంబర్ 14 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండల కేంద్రంలో ఈ నెల 20, 21 తేదీలలో యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని కోరుతూ వల్లాపురం ఉన్నత పాఠశాలలో సోమవారం వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మండలశాఖ అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్, సీనియర్ నాయకులు విఎల్ఎన్ చారి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతుల షెడ్యూలును ప్రకటించాలని కోరారు. జిల్లా సభలకు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నందున ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి



బాబు, ఓంకారయ్య, వెంకటాచారి, నాగరాజు, ప్రకాష్‌రెడ్డి, అక్షపతి, శ్రీను, శేఖర్, మధుసూదన్‌రెడ్డి, ఆండాలమ్మ, జరీనా, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలి

*నడిగూడెం, నవంబర్ 14 ప్రభాతవార్త*

మండలంలోని బృందావనపురం, వేణుగోపాలపురం గ్రామాల్లో ఎఫ్ఎల్ఎన్ నోడల్ టీమ్ ప్రాథమిక పాఠశాలను సోమవారం విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. నోడల్ అధికారి డాక్టర్ వి. శరత్‌బాబు విద్యార్థుల రీడింగ్, రైటింగ్ నైపుణ్యాలను పరిశీలించారు. విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయుల పాఠ్యాంశ భోదనను ఆసక్తిగా పరిశీలించారు. రిసోర్స్ పర్సన్స్ రామానాయక్, గురుస్వామి,ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, రంగయ్య పాల్గొన్నారు.



## సాయి మందిరంలో దీపోత్సవం

*నడిగూడెం, నవంబర్ 14 ప్రభాతవార్త*

కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో సోమవారం రాత్రి దీపోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రమిదల్లో నూనె వేసి భక్తులు దీపాలను వెలిగించారు. కార్తీక మాసంలో దీపం వెలిగిస్తే పుణ్య ఫలితాలు లభించనున్నందున భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి దీపోత్సవంలో పాల్గొన్నారు. స్వామి వారికి నూనెను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ దీపాలు వెలిగించడంలో ఉన్న విశిష్టతను తెలియజేశారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు దీపోత్సవాన్ని కన్నులవిందుగా తిలకించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

## గ్రంధాలయాలు విజ్ఞాన అభివృద్ధికి కేంద్రాలు

*కోదాడ టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త*

గ్రంధాలయాలు విజ్ఞాన అభివృద్ధికి కేంద్రాలు అని గ్రంధాలయ చైర్మన్ షేక్ రహీం అన్నారు. సోమవారం 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సా ్వతంత్ర్య ఉద్యమంలో నాడు గ్రంధాలయాలు చైతన్య దీపికలుగా పనిచేశాయన్నారు. గ్రంధాలయాలు ఆధునిక దేవాలయాలన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు గ్రంధాలయంలో అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నెహ్రూ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంధాలయ అభివృద్ధికి దాతలు సహకరించి చేయూతనందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యబాబు, సురేంద్రబాబు, మెట్టెల నరేష్, గరిడేపల్లి లక్ష్మణ్‌రావు, బషీరుద్దీన్, తాజుద్దీన్, సంగిశెట్టి గోపాల్, మార్కపుడి రామకృష్ణ, ముత్యాలు, రాధాకృష్ణ, రవికుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 21తో ముగియనున్న ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువు

*మునగాల, నవంబర్ 14 ప్రభాతవార్త*

2022-23 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు గాను ఈ నెల 21వ తేదీతో అపరాధ రుసుముతో గడువు ముగుస్తుందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ డి. సీతరామరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యాసకులు ఈ విషయాన్ని గమనించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

*మునగాల, నవంబర్ 14 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను సోమవారం గ్రంధాలయ చైర్మన్ నల్లపాటి నాగరాజు శ్వేత దంపతులు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 వేలు చొప్పున ఐదు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడం తనను ఎంతగానో కలిచివేసిందన్నారు. భవిష్యత్‌లో వారికి మరిన్ని సహాయ సహకారాలు అందించేందుకు తమ శాయశక్తులా కృషి చేస్తామన్నారు.

## ఆలయాల్లో ఘనంగా అభిషేకాలు

*నడిగూడెం, నవంబర్ 14 ప్రభాతవార్త*

కార్తీక మూడవ సోమవారం సందర్భంగా స్థానిక శ్రీ కోదండరామస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల్లో అభిషేకాలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువజామున భక్తులు తలంటుస్నానాలను ఆచరించి ఆలయాలకు వెళ్లి అభిషేకాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖరశర్మ ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించగా భక్తులు కన్నుల విందుగా తిలకించారు. దీపాలను వెలిగించుకున్నారు. భక్తులు ఉపవాస దీక్షలను ఆచరించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది. కోదండరామస్వామి దేవస్థానంలో ఆకాశ దీపోత్సవ కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. మండలంలోని వల్లాపురం బాలకోటేశ్వరస్వామి దేవాలయంలో అఖండ రుద్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి నాయకులు నకిరేకంటి జగన్‌మోహన్‌రావు తదితరులు కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు.

## హకార వారోత్సవాలు

*నడిగూడెం, నవంబర్ 14 ప్రభాతవార్త*

మండలంలోని కాగితరామచంద్రాపురం వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సోమవారం అఖిల భారత సహకార వారోత్సవాలను నిర్వహించారు. సింగిల్‌విండో చైర్మన్ గోసుల రాజేష్ సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కరివిరాల గ్రామంలో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించినందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు నాగిరెడ్డి లింగారెడ్డి, పర్యవేక్షక అధికారి ఆనంద్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నాంపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త**

నాంపల్లి మండల కేంద్రంలో ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సింగిల్‌విండో ౘైర్మన్ గట్టుపల్లి నర్సి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన తెచ్చిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలన్నారు. రైతులు తమ పంటలను మధ్య దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దండిగ సత్తయ్య, డైరెక్టర్లు అన్నెపాక పార్వతమ్మ, వెంకట్‌రెడ్డి, ఆదిరెడ్డి, సత్యనారి, సతీష్, బెల్లి సత్తయ్య, తాపుర్యా, ఎంపిపి శ్వేతా రవీందర్‌రెడ్డి,



జడ్పీటీసి ఎలుగోటి వెంకటేశ్వరరెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లులను వెంటనే తెరిపించాలి

**కేతేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ఈ సీజన్‌లో ధాన్యాన్ని సేకరించే ప్రస్తుత సమయంలో నకిరేకల్‌కు చెందిన ఐదు పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లులను ప్రభుత్వం సీజ్ చేయడం సరైంది కాదని ప్రజాపోరాట సమితి రాష్ట్ర నాయకులు నూనె వెంకటస్వామి అన్నారు. సోమవారం మండలంలోని ఇనుపాముల, కొండకిందిగూడెం, తుంగతుర్తి, భీమారం, కొప్పోలు, ఉప్పలపహాడ్, ఇప్పళ్లగూడెం, గుడివాడ, కాసనగోడ్, బొప్పారం గ్రామాల్లోని ఐకెపి, పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన రైతులు, హమాలీలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ ప్రాంత ధాన్యాన్ని మిర్యాలగూడ ప్రాంత మిల్లులకు పంపించడం వలన ప్రభుత్వానికే అదనపు భారం పడుతుందన్నారు. ఇటువంటి స్థితిలో సీజ్ చేసిన ఐదు మిల్లులను వెంటనే తెరిపించి ప్రస్తుత అసౌకర్యం నుండి రైతులను గట్టెక్కించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గం జలంధర్, ఉయ్యాల లింగస్వామిగౌడ్, పోతేపాక విజయ్, దొంతం అంజయ్య పటేల్, కోట సతీష్, ఇరుగు వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం పొంచి ఉన్న ప్రమాదం

**మర్రిగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త**

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారి ప్రాణ గండంగా మారిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని పలు గ్రామాల్లో ట్రాన్స్‌కో అధికారులు ఏర్పాటు చేసిన రక్షణ గోడ లేని ట్రాన్స్‌ఫార్మర్‌లతో పలువురు మృత్యువాత పడుతున్నారు. గ్రామాల్లోని పలు వీధుల వెంబడి, వ్యవసాయ పొలాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌లకు విద్యుత్‌శాఖ అధికారులు ఎటువంటి ప్రహారీ, రక్షణ గోడలు నిర్మించకపోవడంతో పలువురు వ్యవసాయ కూలీలు, రైతులు, పశువులు ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారు. అంతే కాకుండా ట్రాన్స్‌ఫార్మర్‌లు, విద్యుత్ స్తంభాల చుట్టూ గుబురుగా పెరిగిన పొదలు, మొక్కలతో ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాల ఆనవాళ్లు గుర్తించలేని పరిస్థితి నెలకొంది. వ్యవసాయ పొలాల మీదుగా ఏర్పాటు చేసిన 33/11 కెవి విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. ఈ విషయమై పలువురు విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ సరైన స్పందన లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పలువురు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని, విద్యుత్‌శాఖ అధికారులు బిల్లుల వసూలులో చూపుతున్న శ్రద్ద విద్యుత్ వినియోగదారులకు సేవలందించడంలో లేదని పలువురు ఆరోపిస్తున్నారు.



## ఔషధ గుణాలు కలిగిన చెట్టుకు తెగుళ్లు - పట్టించుకోని అధికారులు

**మర్రిగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త**

ఎన్నో ఔషధ గుణాలు కలిగిన వేప చెట్టుకు తెగుళ్ల సోకి పూర్తిగా ఎండిపోతున్నాయి. గత రెండు సంవత్సరాలుగా మండలంలోని వేపచెట్లు మాత్రమే ఈ వ్యాధికి గురై ఎండిపోతున్నా సంబంధిత ఉద్యానవన, అటవీశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించే చెట్టు నిలువునా ఎండిపోతున్నా నివారణకు ఏమి చేయాలో తెలియక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండేళ్ల క్రితం చత్తీస్‌ఘడ్ రాష్ట్ర అడవుల్లో ప్రారంభమైన ఈ తెగులు క్రమ క్రమంగా తెలంగాణ రాష్ట్రానికి సైతం వ్యాపించింది. ఔషధ గుణాలతో పలు వ్యాధులను నయం చేసే వేప చెట్టు వ్యాధి సోకి పూర్తిగా ఎండిపోవడం పట్ల పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు. సంబంధిత అధికారులు సకాలంలో స్పందించి వా ్యధి నివారణకు చర్యలు చేపట్టనట్లయితే వ్యాధి మరింత ప్రబలి ఇతర చెట్లకు సోకే ప్రమాదం ఉందని దీంతో పర్యావరణ సమతుల్యం దెబ్బతినే అవకాశం ఉందని, దీంతో జీవకోటి మనుగడ చిన్నాభిన్నం అవుతుందంటున్నారు. కాగా వేప చెట్లకు సోకిన తెగులు నివారణకు గాను ఒక గ్రాము భావిస్టిన్‌ను ఒక లీటర్ నీటిలో కలిపి మొక్క మొత్తం తడిచేలా పిచికారీ చేయాలని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. దీంతో తెగులు అదుపులోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.



## నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

**చండూరు, నవంబర్ 14 ప్రభాతవార్త**

మునుగోడు నియోజవర్గంతో పాటు చండూరు మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఆయన సోమవారం పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన నియోజకవర్గ ప్రజలకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి విషయంలో చండూరు రూపు రేఖలు మారుస్తానని, మునుగోడులో ధర్మమే గెలిచిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని పార్టీల కార్యకర్తలు సహకరించాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటిని సత్వరమే పరిష్కరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన దాని కంటే ఎక్కువగా అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఓడిపోయి మతిస్థిమితం కోల్పోయిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడన్నారు. రూ. 18 వేల కోట్ల కాంట్రాక్టుల కోసం ఎమ్మెల్యే పదవిని



బిజెపికి అమ్ముకుని మునుగోడు ప్రజల ఆత్మగౌరవాన్ని బిజెపికి తాకట్టు పెట్టాడన్నారు. ఏదైనా ఉంటే తనతో వ్యక్తిగతంగా తేల్చుకోవాలని ప్రజల జోలికి వెళ్లవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, కోడి వెంకన్న, బొమ్మరబోయిన వెంకన్న, భూతరాజు దశరథ, మోగుదాల వెంకన్న, ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్, జడ్పీటీసి కర్నాటి వెంకటేశం, సీనియర్ నాయకులు పల్లె రవికుమార్, పుణ్య ధర్మేందర్, సంగే శ్రీనివాసులు, తోటి చంద్రశేఖర్, సైదులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

## ఐకెపి కేంద్రం ప్రారంభం

**నడిగూడెం, నవంబర్ 14 ప్రభాతవార్త**



మండలంలోని కాగిత రామచంద్రాపురం ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ గోసుల రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కేంద్రాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధర కల్పించినందున రైతులు సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రయోజనం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నాగిరెడ్డి సంధ్యా లింగారెడ్డి, డైరెక్టర్లు మల్లిఖార్జున్, కమల్‌రెడ్డి, కృపాభాయి, సీఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సైదమ్మ మృతి పట్ల ఎంపి బడుగుల లింగయ్యయాదవ్ సంతాపం

**కేతేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త**



మండల పరిధిలోని భీమారం గ్రామానికి చెందిన యార సైదమ్మ ఆదివారం మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకున్న రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ సోమవారం ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. భాదిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ

**కేతేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త**



మండల పరిధిలోని కొర్లపహాడ్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో సోమవారం జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆట వస్తువులు, పెట్లు, పుస్తకాలు, పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ స్టాఫ్ శివకుమార్, టోల్ మేనేజర్లు శ్రీనివాస్, చంద్రశేఖర్, జ్ఞానసింగ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భాద్యతలు స్వీకరించిన నూతన మున్సిపల్ కమీషనర్

**చండూరు రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త**

చండూరు మున్సిపల్ కమీషనర్‌గా వెంకట్ మణికరన్ సోమవారం పురపాలక సంఘ కార్యాలయంలో భాద్యతలు స్వీకరించారు. మున్సిపాలిటీ తాత్కాలిక కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున ్న ప్రభాకర్ నుండి ఆయన భాద్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రభుత్వం ఆయాంలోనే గ్రామాలల్లో అభివృద్ధి

**-చిల్కమర్రి గ్రామపంచాయతీలోని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**
**-టిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు,ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్**



పెద్దఅడిశర్లపల్లి, నవంబర్14, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ఆయాంలోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీందర్ కుమార్ అన్నారు. సోమవారం నాడు ఆయనకు మండలంలోని మహిళలు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మండలంలోని చిల్కమర్రి గ్రామపంచాయతీలోని పలు ఆవాసాల గ్రామల్లోని రూ.20 లక్ష్యలతో అభివృద్ధి పనులకు మన ఊరు-మన ప్రభుత్వం-మన పథకాలు కింద చేపట్టనున్న పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజక వర్గంలోని అన్ని మండలాలను అన్నిరంగాలల్లో అభివృద్ధి చేసేయందుకు తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమా పథకాలు, చేస్తున్న అభివృద్ధి దేశంలోని ఏ రాష్ట్రంలో లేని పథకాలను అమలు చేసి దేశంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నంబర్‌వన్‌గా తెలంగాణ రాష్ట్రం ఉందని తెలిపారు. గ్రామాలలో సంక్షేమా పథకాలు ఆసరా పెన్షన్, రైతుభీమా, రైతుబంధు, కళ్యాణాలక్ష్మి, షాధీముభారక్, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు లాంటి పథకాలతో గ్రామాలలోని ప్రతి ఇంటికి లబ్ది చేకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి, వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా, ఎంపీడివో మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటి సభ్యులు ఎర్ర యాదగిరి, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రదాన కార్య దర్శి తోటకూరి పరమేష్, సర్పంచులు కేతావత్ విజయలక్ష్మి, కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, కడారి శ్రీనివాస్ యాదవ్, శీలం శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ మద్దిమడుగు కళమ్మకర్ణయ్య, మైనం సంధ్యజానయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు బోడ్డుపల్లి మహేందర్, ఎపిఓ శ్రీనివాస్, ఎపియం లలిత, టిఏ గిరిబాబు, పంచాయతీ కార్యదర్శి నాయకులు శ్రీను, ప్రభాకర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, కొండల్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

**ఎమ్మెల్యే రవీందర్‌కుమార్, ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి**



పెద్దఅడిశర్లపల్లి, నవంబర్14, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాము. మండలంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెలే ్య రమావత్ రవీందర్‌కుమార్ అన్నారు. సోమవారం నాడు మండలంలో కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సబ్ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రవీందర్ కుమార్ చేతుల మీదగా ప్రారంభించారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బాంధవుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్. రైతుల పక్షపాతిగా రైతులను రాజుగా చేయాలని అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాడని తెలిపారు. రైతులు పొలాల వద్దనే ధాన్యాన్ని ఆర పెట్టుకొని తేమ శాతం 17 వచ్చే విధంగా చేసుకొని ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలకు తీసుకరావాలని అన్నారు, నాణ్యతతో కూడిన ధాన్యం తీసుకొచ్చి నిర్వాహకులకు సహకరించాలని అన్నారు, వరి మొదటి రకం ధాన్యం 2060 రూపాయలు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. రైతులు మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రతిగ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తునాము. రైతులు ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు, పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య, వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా, పిఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీను, మార్కెట్ కమిటి సభ్యులు యర్ర యాదగిరి. టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్, సర్పంచులు గోర్ల సైదమ్మ శ్రీనివాస్. శీలం శేఖర్‌రెడ్డి, నరేందర్, ఎంపీటీసీలు మేగావత్ బన్సిలాల్, మద్ది మడుగు కళమ్మ కర్ణయ్య, మైనం సంధ్య జానయ్య, బీసీసెల్ మండల అద్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, సీఈఓ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల నాయకులు సుదాకర్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డ్డి, చందు, బోయ సుదాకర్‌రెడ్డి, సిబ్బంది ప్రభాకర్, మహేష్, అంకులు భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల జీవితం ఎంతో ముఖ్యమైనది

**తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి**

హాలియా, ప్రభాతవార్త.



నవంబర్ 14ః పాఠశాల జీవితం ఎంతో ముఖ్యమైనదని, ఏం సాధించాలనుకున్న, లక్ష్యాన్ని చేరుకోవాలన్నా పాఠశాల నుంచే ప్రారంభమవుతుందని లక్ష్య పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం హాలియాలోని లక్ష్య పాఠశాలలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పిల్లల్నీ క్రమశిక్షణతో పెంచే బాధ్యత తల్లితండ్రులదని, వారిని ఉన్నత పౌరులుగా దేశాభివృద్ధికి పాటుపడేలా తయారు చేస బాధ్యత ఉపాధ్యాయులదన్నారు. అనంతరం గాంధీలో ఎంబీబీఎస్ ఫ్రీ సీటు సాధించిన పాఠశాలకు చెందిన విద్యార్శి మంచుకొండ సాయిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు విద్యారున్థలు వివిధ సాంస్రృతిక కార్యక్రమాలు నిర్వహించి చాచాజీ అకారంలో కూర్చోని అలరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ సర్వనేని సతీష్, నాగెండ్ల విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ప్రభుత్వం బాసట

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 14ః



వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ బాసటగా నిలుస్తుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం అనుముల మండలం వీర్లగడ్డతండా గ్రామ పంచాయతీ పరిధిలోని పుల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కె.సోమిరెడ్డికి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 30వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా పేదలు అరోగ్య సమస్యలతో ఇబ్బంది పడితే తనను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలోజెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ సుమతిపురుషోత్తం, మలిగిరెడ్డి లింగారెడ్డి, రావుల చినబిక్షంయాదవ్, సపావట్ సంధ్యరామునాయక్, మనాది శేఖర్, నెమలి కృష్ణారెడ్డి, మనాది పురుషోత్తం, పసుల ప్రసాద్, అబ్దుల్ హాలీం, అంజాద్‌ఖాన్, మక్బూల్, రమావత్ భీమానాయక్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సహకార ఉత్సవాలు

నేరేడుచర్లటౌన్ నవంబర్ 14 ప్రభాతవార్త



నేరేడుచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం 69వ అఖిల భారత సహకార ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొప్పుల రాంరెడ్డి, డైరెక్టర్లు దేవులపల్లి శంకరాచారి, తాళ్ల సురేష్‌రెడ్డి, పోరెడ్డి పద్మ, వేముల జయమ్మ, నూకల వెంకటరెడ్డి, మాజీ అధ్యక్షులు పోరెడ్డి బుచ్చిరెడ్డి, పోరెడ్డి రాంరెడ్డి, రైతులు సంజీవరెడ్డి, తాళ్ల నర్సిరెడ్డి, పిల్లుట్ల వెంకన్న, సహకార శాఖ అధికారిణి సంధ్య, సీఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అలరించిన బాలల దినోత్సవం

నేరేడుచర్లటౌన్ నవంబర్ 14 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని వివిధ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విదా ్యర్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్థానిక శ్రీఅంజలీ ఇంగ్లీష్ మీడియంస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు ఎలక సైదిరెడ్డి, కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎలక శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు గడ్డం జగన్‌మోహన రెడ్డి, కట్ట నళిని, మురారిశెట్టి రమేష్, అభ్యాస్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ శీలం లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు శీలం సీతారాంరెడ్డిలతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభం

నేరేడుచర్లటౌన్ నవంబర్ 14 ప్రభాతవార్త



నేరేడుచర్ల శాఖ గ్రంధాలయంలో సోమవారం గ్రంధాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర ్భంగా అ భివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా ఈనెల 15న పుస్తక ప్రదర్శన, సభ్యత్వ నమోదు, 16న తెలంగాణ ఏర్పాటు, అభివృద్ధి అంశంపై వ్యాసరచన పోటీలు, 17న చెస్ పోటీలు, 18న చిత్రలేఖనం పోటీలు, 21న విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నట్లు ఈ పోటీలలో ప్రతి పాఠశాల నుండి ముగ్గురు చొప్పున విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ కార ్యక్రమంలో ఉపాధ్యక్షులు నాగండ్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి నక్క గిరిబాబు, కార్యవర్గ సభ్యులు రమాదేవి, పిల్లలమర్రి పుల్లారావు, కాలం నాగయ ్య, షేక్ బషీర్, షేక్ లతీఫ్, నందిపాటిమ హేష్ తదితరులు పాల్గొన్నారు